18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
ఆదివారం | 23 ఫిబ్రవరి 2025 | పేజీలు 16

# 24న కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం

**ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి**



అనంతపురము మేజర్ న్యూస్: ఈనెల 24వ తేదీన సోమవారం అనంతపురం కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వ హించడం జరుగుతుం దని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటా రని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. ఈ అవకా శాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సాంప్రదాయ వ్యవసాయానికి

# సాంకేతికత అవసరం

రైతుకు సాగు సులభతరం, లాభదాయకం కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**రైతు బడి అగ్రి ఎక్స్ పోలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**రాప్తాడు సమీపంలో రైతు బడి అగ్రి ఎక్స్ పోకు మంచి స్పందన**

**వేలాదిగా తరలివచ్చిన రైతులు, షోను తిలకించిన నేతలు**

**స్వేదం చిందిస్తున్న రైతుకు ప్రభుత్వం అండగా ఉంది.. పరిటాల శ్రీరామ్**

**డ్రిప్పు, స్ప్రింక్లర్ల సబ్సిడీపై త్వరలో ముఖ్యమంత్రిని కలుస్తాం.. కాలవ శ్రీనివాసులు**

**గాల్లో తిరిగిన జగన్ కు ఇప్పుడు రైతులు గుర్తుకొచ్చారా.. మంత్రి సవిత**

సాంప్రదాయ వ్యవసాయానికి సాంకేతికత జోడించి అధిక దిగుబడులతో రైతులకు లాభం చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, ధర్మవరం టీడీపీ ఇన్ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రాప్తాడు సమీపంలో రైతుబడి సంస్థ నిర్వహించిన అగ్రీ ఎక్స్ పోకు మంచి స్పందన లభించింది.



చెన్నై కొత్తపల్లి, మేజర్ న్యూస్ : రైతుబడి వ్యవస్థాపకులు రాజేంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రదర్శనలో సుమారుగా 300 కంపెనీల వరకు తరలివచ్చి 700అత్యాధునిక వ్యవసాయ పరికరాలను ఇక్కడ ప్రదర్శలో ఏర్పాటు చేశారు. ఆధునిక పద్ధతిలో వ్యవసాయం ఎలా చేయాలి? ఏ సమయంలో ఎలాంటి ఎరువులు వాడాలి.. ఇలాంటి అనేక అంశాలను వివరిస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సవితతో పాటు ఎమ్మెల్యేలు పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులు, పల్లె సింధూర రెడ్డి, అమిలినేని సురేంద్ర, మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఇతర నాయకులు హాజరయ్యారు. వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు కూడా ఈ కార్యక్రమానికి వచ్చి ఎక్స్ పోను తిలకించారు. రాప్తాడు నియోజకవర్గం నుంచే కాకుండా అనంతపురం జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి రైతులు తరలివచ్చి

మిగతా 2లో



## గ్రామాల అభివృద్ధి

# కాగితాలకే పరిమితమా...?

**అధ్వాన స్థితిలో గ్రామీణ ప్రాంత రహదారులు..!**

**పాలకులారా, అధికారులారా గోవిందరాయుని పేట ఊరి రహదారి వైపు ఓసారీ చూడండి...!**

**కంకర వేసారు.. తార వేయడం మరిచారు...!**

శింగనమల, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో వున్న గ్రామీణ ప్రాంతాల అభివృద్ధినే తమ ధ్యేయమనీ నాయకులు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తుంటారు.అయితే అవన్నీ కాగితాలకే పరిమిత మవుతున్నాయని గ్రామీణ ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పూర్తి వివరాలోకి వెళితే శింగనమల మండలంలోని గోవిందరాయునిపేట గ్రామ రహదారి చాలా అధ్వాన స్థితిలో వుంది.గత ప్రభుత్వంలో ఆ గ్రామానికి తారు రోడ్డు వేయడానికి

మిగతా 2లో




## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వ్యవహారంపై

# ఉన్నతాధికారుల సీరియస్

**రోగులకు వైద్యం అత్యంత కష్టం**

**సర్వేల రిపోర్ట్ ఆధారంగా ఉన్నతాధికారుల కష్టాలు**

**పనితీరు మార్చుకోవాలని ఆదేశాలు జారి**

**రోగులకు వైద్యం అందించడమే ప్రధాన లక్ష్యం కావాలని హితవు**

**నేటి దినపత్రిక సూర్య.. వందకు వందశాతం నిజాలు**




అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరుగుతున్న అనేక అంశాలకు సంబం ధించి నేటి దినపత్రిక సూర్య వరుస కథనాలను ప్రచురించిన అధికార యంత్రాంగంలో ఎలాంటి మార్పు రాలేదు. వారు తాము చేస్తున్న నిర్లక్ష్యం ఎవరి కంటా పడదనే ఉద్దేశంతో ఇష్టానుసారంగా వ్యవహరించిన తీరుతో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా

మిగతా 03



# బెల్ట్.. ఫుల్ మజా..

జిల్లాలో బెల్ట్ షాపుల వ్యాపారం మూడు బాటిల్లు ఆరు క్వాటర్లుగా విరాజిల్లుతోంది. ఆబ్కారీ శాఖ అండదండలతో రెచ్చిపోతున్న మద్యం వ్యాపారులు గల్లీకో బెల్ట్ షాప్ ఏర్పాటు చేస్తోంది. జిల్లాలోని మారుమూ ల ప్రాంతాల్లో సైతం మద్యం దొరకని చోటంటూ లేకపోవడం గమనార్హం.

- పుట్టగొడుగులా వెలుస్తున్న బెల్ట్ షాపులు
- గ్రామాల్లో విచ్చలవిడిగా అమ్మకాలు
- మద్యం దుకాణాల్లోనూ అడ్డుగోలు వ్యాపారం
- చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు
- మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ

ధర్మవరం మేజర్ న్యూస్: ఎక్కడపడితే అక్కడ కావలసినంత మద్యం 24 గంటలు అందుబాటులో ఉంటోంది. మద్యం విక్రయాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుండడంతో వైన్ షాపులు నిర్వాహకులు ఇస్తారీతిగా వ్యవహరిస్తున్నా రు. ఒక్కో వైన్ షాప్ పరిధిలో కనీసం 20 నుంచి 30 షాపుల చొప్పున బెల్ట్ షాపులు అనుబంధంగా ఉన్నాయనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. తమ టార్గెట్లు చేసుకునేందుకు బెల్ట్ షాపులో ఏర్పాటు చేస్తూ అక్రమంగా మద్యం అమ్మకాలు సాగిస్తూ భారీ ఎత్తున సొమ్ము చేసుకుం టున్నారు. మామూళ్లకు అలవాటు పడిన ఎక్సైజ్ అధికారులు సైతం వారిని ప్రోత్స హిస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు వైన్ షాపులో పక్కనే సిట్టింగుకు కావలసిన ఏర్పాట్లు చేసి కొనసాగిస్తున్నారు. అడ్డుకోవలసిన అధికారులే మద్యం వ్యాపారులకు సలాం కొట్టడం వెనుక భారీ

03

## మురడి అంజన్నకు ప్రత్యేక పూజలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: మండలంలోని ప్రసిద్ధిగాంచిన మురడి ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని కుంకుమార్చన, ఆకు పూజ, వడమాల, మహా నివేదన, విశేష పుష్పాలంకరణ, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకుడు రామాంజనేయులు, అర్చక సమైక్య మండల సభ్యుడు పవన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు.

## గ్రామాల అభివృద్ధి కాగితాలకే పరిమితమా...?

» మొదటి పేజీ తరువాయి

రహదారి అంతా కంకర తోలి తార వేయకుండా అలాగే వదిలేసారు. దీంతో ఈ రహదారిన నడవాలంటే నరకం చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పలువురు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అయితే ఎన్నికల సమయంలో ప్రచారానికి వచ్చిన నాయకులకు గ్రామ రహదారి పూర్తి చేయాలని ప్రశ్నించడం జరిగింది.ఎన్నికల అనంతరం కూటమి ప్రభుత్వం ఏర్పడింది. అనంతరం గోవిందరాయునిపేట గ్రామ రహదారి సమస్యను తీర్చాలని పాలకులు మరియు అధికారుల దృష్టికి గ్రామస్థులు తీసుకెళ్ళిన ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయిందని గ్రామస్థులు విమర్శిస్తున్నారు.గతంలో ఎన్నోమార్లు అధికారుల దృష్టికి తీసుక వెళ్ళామని కనీసం ఇప్పుడైనా పాలకులారా, అధికారులారా గోవిందరాయునిపేట గ్రామ రహదారి వైపు ఓసారి ఇటు చూడాలని ఈ రహదారి వైపు ఓలుక్ వేస్తే వారికే తెలుస్తుంది మాసమస్య ఎమిటో అని ఆగ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోకి వెళ్లే రహదారి చాలా అధ్వాన్నంగా వుందని గుళక రాళ్ళు వుండటంతో నడవాలన్న లేక వాహనాలు పోవాలన్న చాలా ఇబ్బందికరంగా వుందని గోవిందరాయునిపేట గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రధాన రహదారి నుండి ఒక కిలోమీటర్ దూరం కూడా లేని తమ రోడ్డుకు గుళక కంకర వేసి పైన తారు రోడ్డు వేయడం మరిచిపోయినట్లున్నారని వెంటనే స్పందించి తమ గ్రామ రోడ్డుకు తార వేయాలని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కోర్టులో రికార్డులు తనిఖీ చేసిన జిల్లా అదనపు జడ్జి



రాయదుర్గం, మేజర్ న్యూస్: జిల్లా అదనపు జడ్జి, ఎస్సీ, ఎస్టీ జిల్లా ప్రత్యేక కోర్టు జడ్జి బి. సాదుబాబు వార్షిక తనిఖీల్లో భాగంగా స్థానిక మున్సిఫ్ మెజిస్ట్రేటు కోర్టు రికార్డులను శనివారం తనిఖీ చేశారు. అనంతరం స్థానిక జడ్జి రమ్యతో కలిసి కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ సభ్యులు ఆయనను సత్కరించారు. అంతకు ముందు జిల్లా అదనపు జడ్జి పట్టణంలోని ప్రసిద్ధ వేంకటే శ్వర స్వామి ఆలయం, జంబుకేశ్వర స్వామి ఆలయం, దశభుజ మహాగణపతి ఆలయం, డి.హీరేహాళ్ మండలంలోని మురడి ఆంజనేయ స్వామి ఆలయాలను దర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ రూరల్ సీఐలు జయానాయక్, వెంకటరమణ పాల్గొన్నారు.

## బెలుగుప్ప గ్రామంలో “స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్” కార్యక్రమం

**కాలనీలో పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి - అధికారులు, నాయకులు**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప గ్రామంలో “స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్”లో భాగంగా పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్ కార్యక్రమం నిర్వహణలో భాగంగా శనివారం ఎంపీడీవో లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శి శివరంజని సర్పంచ్ సాలీ భాయి టిడిపి నాయకులు మల్లికార్జున ఆధ్వర్యంలో “స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ దివాస్” కార్యక్రమాన్ని స్వచ్ఛభారత్ సిబ్బంది పాల్గొని చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో, సెక్రెటరీ సర్పంచ్, టిడిపి నాయకులు, లక్ష్మీ బజార్ కాలనీలో ఇంటింటికి వెళ్లి, ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి ముందుర గాని ఇంటి పక్కన గానీ చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్వచ్ఛమైన వాతావరణం, ఇంటిదగ్గర, పనిచేసే చోట శుభ్రతలతో మన రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్రగా, స్వచ్ఛ ఆంధ్రగా తీర్చుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టీడీపీ నాయకులు, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

**సాంప్రదాయ వ్యవసాయానికి**

# సాంకేతికత అవసరం

» మొదటి పేజీ తరువాయి

ఈ వ్యవసాయ ప్రదర్శనను తిలకించారు.

### ఆధునిక పద్ధతులపై రైతులకు అవగాహన అవసరం.. పరిటాల సునీత

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ గతంలో జాకీ పరిశ్రమ ఏర్పాటు చేసిన చోట.. అగ్రీ ఎక్స్ పో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. రాప్తాడు ప్రాంతంలో ఈ ప్రదర్శన నిర్వహించినందుకు రైతుబడి వ్యవస్థాపకులు రాజేంద్రరెడ్డిని ఆమె అభినందించారు. ఇక్కడ రెండు రోజుల పాటు ప్రదర్శన ఉంటుందని ప్రతి ఒక్క రైతు ఈ ప్రదర్శనను తిలకించి.. ఆధునిక వ్యవసాయ పద్ధతుల గురించి తెలుసుకోవాలన్నారు. చాలామంది రైతులకు ఏ సమయంలో ఎరువులు వేయాలి... ఏ సమయంలో పంటలు కోత చేయాలి.. ఇలాంటి అంశాల గురించి అవగాహన లేక చాలా నష్టపోతున్నారన్నారు. ఇలాంటి వారికి సరైన సమయంలో సలహాలు, సూచనలు అవసరమని అభిప్రాయపడ్డారు. అగ్రీ ఎక్స్ పోలు వల్ల రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కేవలం ప్రభుత్వమే కాకుండా ఇలా ప్రైవేటు సంస్థలు కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం హర్షనీయమన్నారు. అనంతపురం జిల్లా వంటి కరవు ప్రాంతానికి డ్రిప్పు, స్ప్రింక్లర్లు తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకి దక్కుతుందన్నారు. గత ప్రభుత్వంలో ఈ పరికరాలు ఇవ్వక రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని.. అలాగే చివర్లో ఇచ్చిన పరికరాలు కూడా నాసిరకంగా ఉండటం వల్ల రైతులు నష్టపోయారన్నారు. చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అయిన తర్వాత రైతులకు సబ్సిడీపై డ్రిప్పు, స్ప్రింక్లర్లు అందిస్తున్నామన్నారు. అయితే 10 ఎకరాలు ఉన్న రైతుకు కూడా 90% సబ్సిడీతో డ్రిప్పు, స్ప్రింక్లర్లు ఇవ్వాలన్నది రైతుల నుంచి విజ్ఞప్తి ఉందని అందుకే దీనిపై ముఖ్యమంత్రి చంద్రబాబును కూడా కోరామన్నారు. పంట వేసిన ప్రతి ఒక రైతు లాభపడే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఆమె స్పష్టం చేశారు. అనంతపురం జిల్లాని హార్టికల్చర్ హబ్ గా చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారని పరిటాల సునీత అన్నారు ...

### వ్యవసాయంలో వస్తున్న మార్పులను రైతులు గమనించాలి.. పరిటాల శ్రీరామ్

ఒకప్పుడు సాంప్రదాయ పద్ధతులతో వ్యవసాయం చేసి రైతులు లాభాలు చూశారని.. అయితే ప్రస్తుతం రైతులు చాలావరకు నష్టాలు చూస్తున్నారన్నారు. ఇలాంటి సమయంలో రైతులకు వ్యవసాయం లాభసాటిగా మారడానికి యాంత్రీకరణ, ఆధునిక పద్ధతులు చాలా అవసరం అన్నారు. ఒకప్పుడు ఎద్లతో వ్యవసాయం చేసేవారు ట్రాక్టర్ వరకు వచ్చారని అన్నారు. బోర్లు, బావుల ద్వారా నీరు అందించే రైతులు ఇప్పుడు డ్రిప్ స్ప్రింక్లర్లు ఉపయోగిస్తున్నారన్నారు. 20 ఏళ్ల క్రితం ముఖ్యమంత్రి చంద్రబాబు దీనిని తీసుకొచ్చినప్పుడు అందరూ నమ్మలేదని.. అయితే ఇప్పుడు ప్రతి వ్యవసాయ పొలంలో డ్రిప్పు, స్ప్రింక్లర్లు కామన్ గా మారిపోయాయన్నారు. అత్యాధునిక పద్ధతులను అవలంభిస్తూ రైతులు వ్యవసాయాన్ని సులభతరం చేసుకోవడమే కాకుండా.. పెట్టుబడులు తగ్గించే మార్గం కూడా ఉంటుందన్నారు. ఇలాంటి వాటిని ఎప్పటికప్పుడు రైతులకి అందించేందుకు ప్రభుత్వం కూడా కృషి చేస్తోందన్నారు. ఇలాంటి ప్రదర్శనలు నిర్వహించడం ద్వారా ఎంతో మంది రైతులకు అవగాహన కలిగే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ప్రదర్శనలు కంటే.. ఇలా నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసే



ప్రదర్శనలను ఎక్కువమంది వచ్చి చూసే అవకాశం కనిపిస్తోందన్నారు. రైతులు పంట పెట్టేముందు అన్ని అంశాలు పరిగణలోకి తీసుకొని ముందుకెళ్లాలని ఈ సందర్భంగా శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు...

### అధికారంలో ఉన్నప్పుడు జగన్ రెడ్డి గాల్లో తిరిగారు... మంత్రి సవిత

అనంతపురం జిల్లాని ఇండస్ట్రియల్ హబ్ గా మార్చడమే కాకుండా.. హార్టికల్చర్ హబ్ గా మార్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనంతపురం జిల్లా పై ప్రత్యేకంగా దృష్టి సారించారని... ఇక్కడి రైతులకు సాగు, తాగునీరు అందించింది కూడా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడేనన్నారు. రైతులు నార వేసే దగ్గర నుంచి దిగుబడి తీసుకునే వరకు అన్ని సందర్భాల్లో ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఇలాంటి ప్రదర్శనలు ద్వారా రైతులకు ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని ఆమె అభిప్రాయపడ్డారు. గత ఐదేళ్లలో రైతుల గురించి ఏమాత్రం పట్టించుకోని జగన్.. ఇప్పుడు ఏదో రైతులపై ప్రేమ ఉన్నట్టు నటిస్తున్నారన్నారు. అధికారంలో ఉన్నప్పుడు గాల్లో తిరిగి ఇప్పుడు జనాన్ని వెంటబెట్టుకుని షోలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉందని చెప్పినా వినకుండా జనాన్ని వేసుకొని గుంటూరు మిర్చి మార్కెట్ యార్డ్ కు వెళ్లారని ధ్వజమెత్తారు. అప్పుడు.. ఎప్పుడూ రైతులకు అండగా ఉండేది ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమేనని ఆమె స్పష్టం చేశారు.

### త్వరలో ముఖ్యమంత్రిని కలుస్తాం.. కాలవ శ్రీనివాసులు

సాంప్రదాయ వ్యవసాయానికి ఆధునికత జోడిస్తూ.. సాగును సులభతరం చేయడమే కాకుండా రైతులకు మంచి దిగుబడులు వచ్చే అవకాశం ఉందని రాయదుర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు అభిప్రాయపడ్డారు. రైతు బడి అగ్రి ఎక్స్ పో కార్యక్రమాన్ని నిర్వహించిన రాజేందర్ రెడ్డిని ఆయన అభినందించారు. ఇటీవల ప్రభుత్వం హార్టికల్చర్ ఎన్ క్లేవ్ కార్యక్రమాన్ని నిర్వహించిందని.. ఇలాంటి కార్యక్రమాల వల్ల రైతులకు ఎంతగానో ప్రయోజనం ఉంటుందన్నారు. ఏ ప్రాంతంలో అయితే ఎక్కువ పంట విస్తీర్ణంలో ఉంటుందో ఆ ప్రాంతాన్ని ఆ పంటకు క్లస్టర్ గా మార్చే విధానాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చాయన్నారు. ఇందులో భాగంగా అనంతపురం జిల్లాని బనానా క్లస్టర్ గా మారుస్తున్నట్లు చెప్పారు. అరటిపంట దిగుబడులు పెంచడమే కాకుండా దేశ విదేశాలకు ఎగుమతి చేయడం, రైతులకు అత్యాధునిక వ్యవసాయ పద్ధతులను తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందన్నారు. ప్రస్తుతం జిల్లాలో ఐదు ఎకరాలు ఉన్న రైతులకు మాత్రమే 90% సబ్సిడీతో డ్రిప్పు స్ప్రింక్లర్లు అందుతున్నాయని.. అయితే 10 ఎకరాలు ఉన్న రైతుకు కూడా 90 శాతం సబ్సిడీ ఇవ్వాలన్న అంశంపై జిల్లాలోని ప్రజా ప్రతినిధులందరూ కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబును కలుస్తున్నట్లు ఆయన తెలిపారు.

**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం ఆధ్వర్యంలో**

# మౌలానా అబుల్ కలాం ఆజాద్ 67వ వర్ధంతి



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం అధ్వర్యంలో ట్రావెల్స్ బంగ్లా వద్ద ఉన్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 67వ వర్ధంతి సందర్భంగా అయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ (జననం 1888 నవంబరు 11 – మరణం 1958 ఫిబ్రవరి 22) స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖా మంత్రి, మౌలానా అబుల్ కలాం ఆజాద్. అతని అసలు పేరు మొహియుద్దీన్ అహ్మద్, అబుల్ కలాం అనేది బిరుదు, ఆజాద్ కలం పేరు. ఆలియా బేగం, ఖైరుద్దీన్ అహమ్మద్ లకు 1888 నవంబరు 11న మక్కాలో జన్మించాడు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారత స్వాతంత్ర్య సమర ముఖ్య నాయకులలో ఒకడు. అతను ప్రఖ్యాత పండితుడు, కవి. మౌలానా అబుల్ కలాం ఆజాద్ అరబిక్, ఇంగ్లీష్, ఉర్దూ, హిందీ, పెర్షియన్, బెంగాలీ మొదలగు అనేక భాషలలో ప్రావిణ్యుడు. భారత ప్రభుత్వంలో 11 సంవత్సరాల పాటు విద్యాశాఖా మంత్రిగా పనిచేశాడని తెలిపారు. భారత దేశంలో అనేక సంస్కరణలు తిసుకోచ్చి విద్యాకు ప్రాధాన్యత కల్పించారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఎండిఆర్ ఖాలిల్, యువజన విభాగం అధ్యక్షుడు అబ్దుల్ ఖాసిద్, పోలింగ్ బూత్ నియోజకవర్గం అధ్యక్షుడు మౌల, వాణిజ్య విభాగం నియోజకవర్గం అధ్యక్షుడు షాబుద్దీన్, మైనారిటీ నియోజకవర్గ అధ్యక్షుడు (29వ వార్డ్ కౌన్సిలర్) చంద్ బాషా, సీనియర్ నాయకులు నూర్ నిజామి, ఆర్జీ భాషా, అడ్వకేట్ ఆరిఫ్, గఫార్ ఖాన్, జిలాన్, ఖాదిం, రాఫి, షాబ్బీర్, ఆసిప్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## కనేకల్లో చోరీ

కనేకల్, మేజర్ న్యూస్ : కనేకల్లు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదురుగా గల కిరాణా దుకాణం నందు శనివారం తెల్లారుజామున చోరీ చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపారు. పంచాయతీ ఉప సర్పంచ్ నబీ సాబ్ కిరాణా షాప్ నందు ఆరు వివిధ రకాల సిగరెట్ల బండిల్లు రూ.25వేలు, ఇతర వస్తువులు రూ.30 వేలు, చిల్లర డబ్బులు 13వేలు రూపాయలు సీసీ కెమెరా హార్డ్ డిస్క్ సన్ డైరెక్ట్ సెట్ అప్ బాక్స్ దుండగులు దోచుకువెళ్లినట్లు తెలిపారు. షాపు రేకులను తీసి దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వ్యవహారంపై ఉన్నతాధికారుల సీరియస్

▸▸ మొదటి పేజీ తరువాయి

నిర్వహించిన అనేక సర్వేల ఆధారంగా అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తొమ్మిదవ రేటింగ్ అందించింది. సేవల కారణంగా పారిశుద్ధ్యం ఇతర అంశాలను ఆధారంగా చేసుకుని రోగులు పడుతున్న అనేక అవస్థలపై నిర్వహించిన సర్వేలు పూర్తిగా వారి పనితీరును ప్రశ్నించే దిశగా ఉన్నాయి.



### నిర్లక్ష్యంతో తీవ్ర ఇబ్బందులు

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయి అని ప్రశ్నించిన ఉన్నతాధికారులకు కనీసం ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదని ఇక్కడి రోగులు పడుతున్న బాధలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. ఎప్పటికప్పుడు నేటి దినపత్రిక సూర్య ఇక్కడ జరుగుతున్న ప్రతి చిన్న అంశాన్ని బహిర్గత పరుస్తూ అధికారులను అప్రమత్తం చేసింది. తమ మొద్దు నిద్రలో ఉన్న అధికార యంత్రాంగం వాటిని పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరించారు. దీంతో జిల్లా కలెక్టర్ తో పాటుగా వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన ఉన్నతాధికారులు ఇక్కడి అధికార యంత్రాంగానికి క్లాస్ పీకారు.

### పద్ధతిని మార్చుకోవాలని ఆదేశాలు

రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించడమే ప్రధాన లక్ష్యంగా చేపట్టాల్సిన అనేక అంశాలను పరిగణలోకి తీసుకొని మెరుగైన వైద్య సేవలు అనే లక్ష్యంగా భావించాలని ఉన్నతాధికారులు ఆదేశాలను జారీ చేశారు. ఏకంగా ఇటీవల నిర్వహించిన జూమ్ మీటింగ్ లో అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చోటు చేసుకుంటున్న అనేక అంశాలను వారు ప్రశ్నించారు. అధికారులు తమ తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నాలు చేసినప్పటికీ వార్తాకసనాలు ప్రచురితమవుతుంటే కనీసం వాటిపై చర్యలు తీసుకోకపోవడంతో ఇలాంటి చర్యలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వాటిని కట్టడి చేయాల్సిన బాధ్యతను అధికారులు తీసుకోవాలని పిలుపునిచ్చారు.

### మార్పు జరిగే నా...

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా మారిన అనేక అంశాలు ప్రస్తుతం ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ దృష్టి పెట్టినా నేపథ్యంలో ఇప్పటికైనా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో జరుగుతున్న అనేక అంశాలను బేరీజులో తీసుకొని మార్పు జరుగుతుందా అనేది ప్రశ్నార్థకంగా మారింది.. కనీసం రోగులకు తాము సేవలు చేయాలన్న ఇంగిత జ్ఞానాన్ని కూడా మరిచిపోయారని దీంతో వేల సంఖ్యలో వస్తున్న రోగులకు సరైన సౌకర్యాలను కల్పించడంలో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారంటూ పత్రికలు చెప్పడం కాదు ఏకంగా ప్రజా వానిని ప్రభుత్వం పసిగట్టింది. ఇప్పటికైనా అధికారులు తమ నిర్లక్ష్య ధోరణిని వీడి ప్రజలకు మంచి చేయాలని దృఢ సంకల్పంతో ముందుకు వెళ్లాలని కోరుకున్నాం.

# బెల్ట్.. ఫుల్ మజా..

▸▸ మొదటి పేజీ తరువాయి

మొత్తంలో ముడుపులు అందుతున్నాయి అన్న విమర్శ లు జిల్లా వ్యాప్తంగా వినిపిస్తున్నాయి.

### విచ్చలవిడిగా బెల్ట్ షాపులు..

జిల్లాలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు పుట్టగొడుగుల దర్శనమిస్తున్నాయి. ఎక్సైజ్ అధికారులు అండదండలతో రెచ్చిపోతున్న మద్యం మాఫియా గల్లీకో బెల్ట్ షాపు ఏర్పాటు చేస్తోంది. ప్రభుత్వం అనుమతులు లైసెన్సులు టాక్స్ లు చెల్లించకుండానే విచ్చలవిడిగా బెల్ట్ షాపులు వెలుస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోలేదంటే ఏ స్థాయిలో అమ్యమ్యాలు నడుస్తున్నయో అర్థం చేసుకోవచ్చు. బెల్ట్ షాపులు నిర్వహించే వారిపై ఉక్కు పాదం మోపుతామని పైకి చెబుతున్న ఆచరణలో మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. పైగా గ్రామాల్లో సంబంధిత అధికారులు కనుసన్నల్లోనే ఈ బెల్ట్ షాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. వైన్ షాపుల కంటే ఈ బెల్ట్ షాపుల్లోనే మద్యం విక్రయాలు భారీగా జోరందుకున్నాయి అన్నది మద్యం ప్రియుల ద్వారా తెలుస్తోంది. మద్యం విక్రయాలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుండడంతో వైన్ షాపులు నిర్వాహకులు ఇస్తారీతిగా వ్యవహరిస్తూ ఒక్కో వైన్ షాప్ పరిధిలో కనీసం 20 నుంచి 30 బెల్ట్ షాపులు అనుబంధంగా పనిచేస్తున్నాయన్నది జగమెరిగిన సత్యం.

### ఊరూ రా సరఫరా.. లక్షల్లో అక్రమార్జన..

వైన్ షాప్ యజమానులు వివిధ వాహనాల ద్వారా మద్యాన్ని గ్రామ గ్రామాన ప్రతి వీధిలో సైతం సరఫరా చేస్తున్నారు. తద్వారా భారీ ఎత్తున అక్రమార్జన గడించేందుకు అన్ని దారులు తొక్కుతున్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లోని షాపుల యజమానులు నిత్యం రవాణా చేస్తూ ఊరూరా తిరిగి అమ్మే పరిస్థితి ఏర్పడుతోంది. కేవలం ఒక షాపు ద్వారానే రెండు నుంచి మూడు లక్షల రూపాయల దాకా అమ్మకాలు జరుపుతున్నారు. వీరంతా గ్రామాల్లో తమ మనషుల ద్వారా బెల్ట్ షాపులు ఏర్పాటు చేయించి సరఫరా చేస్తున్నారు. బెల్ షాప్ నిర్వాహకులు ఒక్కో బీరు విస్కీ క్వార్టర్ సీసా మీద 15 రూపాయల వరకు అదనంగా విక్రయిస్తున్నారు. వాస్తవానికి నిబంధన ప్రకారం ఎక్కడ కూడా బెల్ట్ షాపు నిర్వహించకూడదు. కానీ ఎక్సైజ్ అధికారుల లోపాయికారి ఒప్పందం కుదుర్చుకోవడంతో చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. కిందిస్థాయి సిబ్బంది మాత్రం ప్రతినెల మామూల్లు వసూలు చేస్తున్నారని విమర్శలు కూడా బాహాటంగా వినిపిస్తున్నాయి ఎక్సైజ్ అధికారులతో పాటు జిల్లాలోని పోలీసులు కూడా నెలవారి మామూలు వసూలు చేస్తున్నారని ఆరోపణలు అవర్గాల ద్వారానే తెలుస్తోంది.

### దుకాణాల పక్కనే అక్రమ పర్మిట్లు..

మద్యం దుకాణాల పక్కనే అక్రమ పర్మిట్ రూములు ఏర్పాటు చేసి స్టఫ్ చికెన్ వడ పల్లీలు తదితర వస్తువులను అధిక ధరకు అమ్ముతూ మద్యం ప్రియుల జేబులకు చిల్లులు పెడుతున్నారు అన్న అపవాదును మూటగట్టుకుంటున్నారు. అదేవిధంగా మద్యం దుకాణాలకు సమీపంలోనే చికెన్ మటన్ చేపల సెంటర్లు ఏర్పాటు చేసి అందులోనే సిట్టింగ్ ఏర్పాటు చేస్తున్నారు. నిబంధనల ప్రకారం మద్యం దుకాణాల సమీపంలో ఎలాంటి పర్మిట్లు రూము లు ఉండకూడదు. కానీ జిల్లాలో ప్రతి మద్యం దుకాణానికి విశాలవంతమైన పర్మిట్ రూములు ఏర్పాటు చేసి సిట్టింగ్ సెటప్ చేసి నిలువునా దోచేసుకుంటున్నారు. ప్రభుత్వం మద్యం వ్యాపారులకు కమిషన్ పెంచుతూ తీసుకున్న నిర్ణయం తో మరింత ఎక్కువ అమ్ముకునేందుకు పర్మిట్ రూములు సిట్టింగు కేంద్రాలు బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్న అప్కారి శాఖ వీటిపై చర్యలు తీసుకోపోగా బెల్ట్, నిర్వాహకులతో కుమ్మక్కై మామూలు తీసుకుంటూ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు జిల్లా వ్యాప్తంగా గుప్పుమంటున్నాయి.

## పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రజల్లో అవగాహన

### ఎంపీడీవో కుల్లాయి స్వామి



కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండల గ్రామపంచాయతీలో శనివారం కూడేరు ఎంపీడీవో కుల్లాయి స్వామి ప్రధాన రహదారిలో పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ ప్రారంభించాలని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణ తేజ ఆదేశాల మేరకు మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో పారిశుద్ధ కార్యక్రమాలు నిర్వహించి, తడి చెత్త పొడి చెత్త సేకరించి గ్రామంలోని ఎస్ డబ్ల్యూ పిసి షెడ్లకు తరలించడం జరిగిందని తెలిపారు,ప్రతి ఒక్కరు ఇంటి నుంచే తడి చెత్త ,పొడి చెత్త వేరుచేసి క్లాప్ మిత్రలకు అందించి స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కలను సహకారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుళ్లాయ్ స్వామి ఈవో ఆర్డి రాధ క్రిష్ణ పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం



గుత్తి, మేజర్ న్యూస్ : పట్టణంలోని కోట ప్రాంతంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శనివారం లక్ష్మీ నరశింహ స్వామివారి కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. తెల్లవారుజామున నుంచి స్వామికి అర్చకులు అభిషేకం, అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత స్వామివారికి అంగరంగ వైభవంగా కళ్యాణం జరిపించారు. ఈ కళ్యాణోత్సవం కు ముఖ్య అతిథిగా టిడిపి జిల్లా అద్యక్షుడు వెంకటశివుడు యాదవ్ విచ్చేశారు. అయనకు అలయ కమిటీ వారు పూలమాలలు వేసి స్వాగతం పలికారు. అనంతరం అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసింహస్వామి మాలాదారులకు గురుస్వాములు ఇరుముడులను కట్టారు. ఆలయంలో అన్నదాన కార్యాక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ చైర్మన్ పవన్ కుమార్ యాదవ్, రాయల్ రామాంజి, నరసింహ, రాము తో పాటు టిడిపి నాయకులు, భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మండలంలోని ప్రజల భూమి సమస్యలను వెంటనే పరిష్కరించాలి...

### బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్...



కూడేరు మేజర్ న్యూస్ : స్థానిక మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో కూడేరు మండలంలోని ప్రజల భూమి సమస్యలను వెంటనే పరిష్కరించడానికి చొరవ చూపాలని జిల్లా ట్రైనింగ్ కలెక్టర్ కూడేరు మండల తాసిల్దార్ వినూత్న శనివారం ఆయన మండల తాసిల్దార్ కార్యాలయం నందు కలిసి తెలియజేసినట్లు విలేకరులకు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఎన్డీఏ కూటిమి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను గురించి తెలిపారు, బిజెపి నాయకులు కార్యకర్తలు భూ సమస్యలపై గత ప్రభుత్వం నుండి కార్యకర్తలు సమస్యలు పరిష్కారాలు కాలేదని, ఎన్డీఏ కూటిమి ప్రభుత్వము ప్రజల భూమి సమస్యలను ఎప్పటికప్పుడు నెరవేర్చడానికి ఎంతో చొరవ చూపాలని మండల అధికారులను ఈ సందర్భంగా కోరినట్లు ఆయన విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు పేరు నాగరాజు, కిషన్ మోర్చా మండల అధ్యక్షుడు మలోబులు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు వెంకటేష్ నాయక్, మోటార్ మెకానిక్ రాము, అరవకూర్ గంగన్న, సంజీవ నాయక్, ఓబులేసు గ్రామాల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన ఎంపిడిఓ

### కూలీలకు రూ.300ల వేతనం తగ్గకుండా చూడండి



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎర్రగుడి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో లక్ష్మీనారాయణ శనివారం తనిఖీ చేశారు. గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో, మరియు ఏపీవో మురళీకృష్ణ పరిశీలించడం జరిగింది. ఈ ఫీల్డ్ లో కూలీలతో మాట్లాడుతూ కూలీలు బాగా పనిచేయాలని మరియు కూలీలు సంఖ్య పెరగాలని, వేతనం కూడా 300 తగ్గకుండా పని చేయాలని తెలిపారు. ఎంపీడీవో ఫీల్డ్ నందు ఉపాధి హామీ సిబ్బందికి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఏపీవో మురళీకృష్ణ, టిడిపి నాయకులు దబ్బర లక్ష్మి నారాయణ, ఫీల్డ్ అసిస్టెంటు, ఉపాది హామీ కూలీలు పాల్గొనడం జరిగినది.

## బావిలో దూకి విద్యార్థి గల్లంతు



గుత్తి, మేజర్ న్యూస్ : వేసవి తాపం నుంచి ఉపశమనం పొందడానికి బావిలోకి దూకి ఓ విద్యార్థి గల్లంతైన సంఘటన గుత్తి పట్టణంలో శనివారం జరిగింది. స్థానిక ఆచారిల కాలనీలో నివాసం ఉండే వేణుగోపాలాచారి కుమారుడు వీర ఆచారి (15) అనే బాలుడు కోట ప్రాంతంలో ఉన్న జడ్పీ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్నాడు. ఈ నేపథ్యంలో పాఠశాలకు వెళ్లిన ఆ విద్యార్థి భోజన అనంతరం తన స్నేహితులతో కలిసి సమీపంలో ఉన్న రాజాబావికి ఈతకు వెళ్లాడు. తన స్నేహితులు బావిలోకి దూకడం చూసి ఈత రాకపోయినా వీర ఆచారి బావి పైనుంచి లోనికి దూకాడు. అయితే ఎంతసేపటికి లోనికి వెళ్లిన ఆ బాలుడు నీటి పైకి రాకపోవడంతో భయభ్రాంతులకు గురైన తోటి స్నేహితులు పాఠశాలకు వెళ్లి ఉపాధ్యాయులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన బావి వద్దకు చేరుకున్న ఉపాధ్యాయులు గజఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపట్టారు. కుమారుడు గల్లంతయిన విషయాన్ని తెలుసుకున్న తండ్రి వేణుగోపాల ఆచారి బావి వద్ద రోదిస్తున్నాడు. తన కుమారుడ్ని ప్రాణాలతో బయటకు తీయాలని వాపోతున్నాడు.

**CHANGE OF NAME**

I, CHILLAKUR BASHA (Old Name) S/o. CHILLAKUR BABA SAAB, Residing at D.No.7-199-1, Jokupalyam, Kadiri Town, Sri Sathya Sai District AP-515591, change of my name as from CHILLAKUR BASHA (Old Name) to **CHILAMAKURU BABA FAKRUDDIN** (New Name) hence forth my name being called as **CHILAMAKURU BABA FAKRUDDIN** for all purposes.




# అహం అరుణిమ..










## హాజరు రిజిస్టర్‌లో సంతకం పెట్టేందుకు కూడా ఈగో..

## ఆ ఉన్నతాధికారులే కాపాడుకుంటారన్న గుడ్డి నమ్మకం..

## వాస్తవమే అన్నట్టుగా కిందిస్థాయి అధికార సిబ్బందిని వేధిస్తున్న పట్టించుకోని వైనం...

**అనంతపురం మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగం నిర్వహించే సగటు అటెండర్ దగ్గర నుంచి ఆ శాఖ లేదా విభాగం సర్వోన్నత అధికారి వరకు ఎవరైనా సరే తప్పనిసరిగా హాజరు వేసి తీరాల్సిందే. ప్రభుత్వం ఉద్యోగుల హాజరు విషయంలో పారదర్శకకు ప్రాధాన్యతనిస్తూ బయోమెట్రిక్ ద్వారా డిజిటల్ అటెండెన్స్ ని అందుబాటులోకి తీసుకొ చ్చింది. అయినప్పటికీ కూడా హాజరు రిజిస్టర్ను అలానే కొనసాగిస్తూ వస్తోంది. ఈ విధంగా ఎవరైనా తప్పనిసరిగా హాజరు వేసి తీరాల్సిందే. ఎంతటి ఉన్నత ఉద్యోగి కైనా మినహాయింపు లేదు. అయితే... తనకు తాను ఒక ప్రత్యేక వ్యక్తిగా ఊహించుకుంటున్న అనంతపురం విద్యుత్ సర్కిల్ పరిధిలోని రాయదుర్గం అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్ అరుణిమ మాత్రం తద్విరుద్ధంగా వ్యవహరిస్తున్నారు. అవును మీరు చదువుతున్నది ముమ్మాటికి నిజమే. రాయదుర్గంలోని విద్యుత్ క్యారాయలంలో బయోమెట్రిక్ యంత్రాన్ని పనిచేయకుండా చేసిన ఈ అధికారిని హాజరు రిజిస్టర్ లో కూడా సంతకం పెట్టడం లేదు. అయినప్పటికీ.. ఆమె సెలవులో కూడా లేరు. ఇదెట్లా సాధ్యం అన్న అనుమానం రాకపోదు. నేనేంటి సంతకం పెట్టడం ఏంటి.. అన్న ఈగోతో అహం అరుణిమాగా ఆమె వ్యవహ రిస్తుం టారని ఆమెతో చాలా కాలం పాటు పనిచేసిన ఉద్యోగులు సిబ్బంది బహాటంగానే చెబుతున్నారు. ఉదయం 9 నుండి 10 గంటల మధ్యలో కార్యాలయానికి హాజరు కావలసిన ఉన్నత అధికారిని మధ్యాహ్నాం ఎప్పుడు 12 గంటలకు వస్తారు. కనీసం అప్పుడు కూడా హాజరు రిజిస్టర్‌లో సంతకం కాదు కదా కనీసం ఆమె పేరు కూడా కనపడదు. మరి ఇంత జరుగుతున్న ఎందుకు ఆమెపై ఉన్నతాధి కారులు చర్యలు తీసుకోవడం లేదా అన్న అనుమానం కలగక మానదు. అయితే ఆమెపై చర్య తీసుకునే దమ్ము ధైర్యం విద్యుత్ శాఖలో ఎవరికి ఉందని చెవులు కోరుకుంటున్నారు ఆ శాఖ సిబ్బంది.

### ఔనా.. ఇది వాస్తవమా..!!

రాయదుర్గం సహాయ గణాంకాల అధికారిని అరుణిమాపై నిజంగానే చర్యలు తీసుకునే దమ్ము ధైర్యం ఆ శాఖలోని ఉన్నతాధికారులకు లేదా.. ఇవి కిందిస్థాయి అధికార సిబ్బంది చేస్తున్న ఆరోపణల లేక వాస్తవమా అన్న కోణంలో మేజర్ న్యూస్ ఆరా తీయగా.. ఎన్నో ఆశ్చర్యకర విషయాలు వెలుగులోకి వచ్చాయి. గతంలో అనంతపురం ఎస్ ఈ గా పనిచేసిన ఓ అధికారి.. అదేవిధంగా అనంతపురం సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ గా పనిచేసి తిరుపతి కార్పొరేట్ కార్యాలయానికి బదిలీపై వెళ్లిన మరో అధికారి, తాజాగా ఎస్ ఏ ఓ గా పనిచేస్తున్న ప్రస్తుత అధికారి కొమ్ముకాస్తున్నట్లు తెలియ వచ్చింది. అత్యంత విశ్వసనీయ సమాచారం మేరకు ఆ అధికారుల అండదండలతోనే ఈ అరుణిమ మేడం కింద స్థాయి అధికారుల సిబ్బందిపై వేధింపులకు పాల్పడడమే కాకుండా విధులకు హాజరు కాకుండా పంగనామాలు పెడుతున్నట్లు తెలిసింది. చీరల వ్యాపారంలో తరిస్తున్న ఈ అధికారిణి పై పక్క ఆధారాలు ఉన్నా.. ఎందుకో ఉన్నతాధికారులు లైట్ గా తీసుకుంటున్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకుంటారా.. లేక అహం అరుణిమగా ఖ్యాతికెక్కిన అధికారిని వెనకేసుకొస్తారా వేచి చూడాలి.



### గవి మఠం బ్రహ్మోత్సవాల నిర్వహణకు...

# ముందస్తు కార్యాచరణ సిద్ధం చేసుకోండి

## రథోత్సవ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించిన 8వ పీఠాధిపతి చన్న బసవ రాజేంద్ర మహాస్వామి

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గవి మఠ స్థిత శ్రీ శ్రీ శ్రీ చంద్రమౌళేశ్వర స్వామి వారి బ్రహ్మోత్స వాలను సజావుగా జరిపేందుకు ముందస్తు కార్యాచరణ సిద్ధం చేసుకుని రథోత్సవాన్ని విజయవంతం చేయాలని గవి మఠం ఎనిమిదవ పీఠాధిపతులు జగద్గురు చన్న బసవ రాజేంద్ర మహా స్వాములు తెలిపారు. శనివారం కర్ణాటకలోని తుంకూర్ మఠం వేదికగా పీఠాధిపతులు చన్న బసవ రాజేంద్ర మహాస్వామి, సహాయ కమిషనర్ కే రాణి, గవి మఠం సిబ్బందితో కలిసి రథోత్సవ ఆహ్వాన పత్రికలను తన అమృత హస్తాలతో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీఠాధిపతులు మాట్లాడుతూ గవి మఠం బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సజావుగా జరిపేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం నిర్వహణకు ముందస్తు కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని సూచించారు. వేసవి ఎండలు దృష్టిలో ఉంచుకొని భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్ళు ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్, పారిశుద్ధ్య నిర్వహణ సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులను సమన్వయం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదోని చౌకీ మఠం పీఠాధిపతి కళ్యాణ స్వామి, గవి మఠం ఏజెంట్ రాజన్న గౌడ్, జూనియర్ అసిస్టెంట్ గోపాలకృష్ణ, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

---

# విచారణ తూస్.. వదిలేశారా!?




### ఆన్లైన్ రమ్మితో అడ్డంగా దొరికిన డిఆర్వో పై చర్యలు శూన్యం కాపాడుకునేందుకు వంత పాడుతున్న ఉన్నతాధికారులు

### ఇదేమి న్యాయమంటూ కింది స్థాయి నిజాయితీ రెవెన్యూ అధికారుల విమర్శలు

### ఆందోళన విరమించి.. దళిత సంఘ నాయకులు కాంప్రమైజ్

### ప్రజల్లో సన్నగిల్లుతున్న ఆ శాఖపై నమ్మకం


సాకే హరి ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు

**అనంతపురం, మేజర్ న్యూస్ :** మేమంతా ఒకటే. తప్పులు చేసినా మాకు మేమే సరి చేసుకుంటాం. ప్రభుత్వాలు మారుతుంటాయి. తప్పు చేశాడని చర్యలు తీసుకుంటూ పోతే భవిష్యత్తులో మాపై కూడా ఏదో ఒకరోజు చర్యలు ఉంటాయి. అధికారులుగా మేము తప్పు చేసిన ఆ ఆపనిందా, చెడ్డ పేరు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకే. మాది పోయేదేముంది.మేము ప్రతి దినం అనునిత్యం మూడు పువ్వులు ఆరు కాయలుగా విశ్రాంతి పొందే లోపు కావల సినంత సొమ్ము అటు ఏడు తరాలు ఇటు ఏడు తరాలు కూర్చొని తినేంత వెనకేసుకుంటాము. మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు అనే ధీమా వ్యక్తం చేస్తున్నారు కొందరు జిల్లా అధికారులు. ఏ తప్పు చేసిన చర్యలు ఉండవని భావనతో మరింత బరితెగిస్తున్నారు. ఇటీవల అలాంటి తప్పే అనంతపురంలో వెలుగు చూసింది. అది ఏంటో ఇప్పటికే మీకు అర్థమై ఉంటుంది. గౌరవప్రద మైన జిల్లా రెవెన్యూ అధికారి స్థానంలో ఉండి ఆన్లైన్ పేకాట రమ్మీ ఆడిన ఆ అధికారి ఎవరో మీ అందరికీ తెలుసు. అది కూడా ఆ అధికారి ఆడిన ప్రదేశం జిల్లా కలెక్టరేట్ రెవెన్యూ భవన్ లోనే. అది కూడా ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన ప్రాణప్రదమైన ఎస్సీ వర్గీకరణ మీద ఏకసభ్య కమిషన్ సమావేశంలో పక్కనే ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, ఆ పక్కనే పుట్టపర్తి కలెక్టర్, మరికొందరు అదనపు అడిషనల్ ఐఏఎస్ లు హాజరైన సమావేశంలోనే పేకాటలో తానే ఆదర్శప్రాయుడు అన్నట్టుగా ఓ ఆట ఆడి మీడియా కంటికి బుక్ అయ్యాడు ఈ విషయం అనంతపురం ప్రజలతోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రి కి, రాష్ట్ర మంత్రులకు, ఎమ్మెల్యేలకు ప్రజా ప్రజలందరికీ తెలుసు. అంత పబ్లిసిటీ ఇచ్చింది మీడియా ఆ అధికారినీ ఫోకస్ చేసి. దీనిపై అప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ స్పందించినట్లే స్పందించి ఓ మెమో ఇచ్చినట్లుగా మీడియాకు ఈయనపై విచారణకు జాయింట్ కలెక్టర్ ను నియమించినట్లు మీడియాకు ప్రకటించారు కూడా. అయితే అంతా బాగుంది చర్యలు తప్పవని అందరూ భావించారు. నెలరోజులు గడిచిపోవడంతో మర్చిపోయారు కూడా. దీంతో విచారణ కాస్త అటుకెక్కి ఆ రెవెన్యూ అధికారి పై చర్యలు లేకపోవడంతో అదే శాఖలోని కొందరు నిజాయితీ రెవెన్యూ అధికారులు పెదవి విరుస్తున్నారు. ఒకరికి ఒకలా మరొకరికి మరోలా ఉన్నతంగా అధికారుల వ్యవహారం అంతేనని బహిరంగ విమర్శలు గుప్పిస్తున్నారు. అటకెక్కిన దళిత సంఘాల ఆందోళన ఆ అధికారికి ఎస్సీ ఎస్టీలపై చిన్న చూపని, పవిత్రమైన సమావేశాన్ని ఆన్లైన్ పేకాట ఆడి అపవిత్రం చేశారని, తక్షణం సస్పెండ్ చేయాలని పలు దళిత సంఘాల నాయకులు కొన్ని రోజులు ఆందోళన చేసి అధికారిపై ఎలాంటి చర్యలు లేకపోవడంతో నిరసించి ఆందోళన విరమించుకున్నట్లు స్పష్టంగా కనిపించింది. ఇదే విధంగా ఏ సామాన్యుడు ఆన్లైన్ పేకాట ఆడిన, నేరుగా ఆడి దొరికిన ఒక రకమైన కౌన్సిలింగ్ ఇచ్చేవారు. అయితే అధికారికి ఒక చట్టం సామాన్యులకు మరో చట్టం అన్నట్లుగా ఉన్నత అధికారుల వ్యవహార శైలి యావత్ ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చి పెట్టేలా ఉంది. మరి ఇప్పటికైనా ఆ జిల్లా రెవెన్యూ అధికారిపై చర్యలు తీసుకుంటారా లేదా అన్నది వేచి చూడాల్సి ఉంది.

### కలెక్టర్ పై మాకు నమ్మకం ఉంది

**24న కలెక్టరేట్ వద్ద మళ్లీ ధర్నా**

**ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ సాకే హరి...**

ఆందోళన చేసిన మాట వాస్తవమే. అయితే జిల్లా కలెక్టర్ కచ్చితంగా చర్యలు తీసుకుంటామని చెప్పడంతోనే ఆందోళన కొద్దిరోజులు విరమించాము. జిల్లా కలెక్టర్ డిఆర్ఓపై చీఫ్ సెక్రటరీకి ఫిర్యాదు కూడా చేశారట. అయితే అది ఏమైంది అన్నది అందరికీ మళ్లీ తెలియజేసేలా, మళ్లీ అధికారిపై చర్యలు తీసుకునేలా ఈనెల 24న కలెక్టరేట్ వద్ద ధర్నాతో ఆందోళనలకు శ్రీకారం చుడతామని ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ సాకే హరి అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ప్రజా భాగస్వామ్యంతోనే మెరుగైన పారిశుద్ధ్యత సాధ్యం

### - నగర మేయర్ మహమ్మద్ వసీం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలో ప్రజా భాగస్వామ్యం తోనే మెరుగైన పారిశుద్ధ్యత సాధ్యమవుతుందని నగర మేయర్ మహమ్మద్ వసీం పేర్కొన్నారు. నగరంలోని 50వ డివిజన్ పరిధిలో కార్పొరేటర్ శేఖర్ బాబు ఆధ్వర్యంలో మెప్మా సభ్యులకు తడి చెత్త,పొడి చెత్త పై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి మేయర్ మహమ్మద్ వసీం కమిషనర్ బాలస్వామి తో కలసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ నగరంలో మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణకు మహిళల సహకారం అవసరమన్నారు.తడి చెత్త,పొడి చెత్తపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. వేర్వేరుగా తడిచెత్త,పొడిచెత్త ను ఉంచి మీఇంటి వద్దకు వచ్చే పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వాలన్నారు. కాలువల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు వేయవద్దని సూచించారు.ఈ సందర్భంగా స్థానిక మహిళలు మేయర్ దృష్టికి తీసుకురాగా,వాటిని త్వరితగతిన పూర్తి చేయించాలని కమిషనర్ కు మేయర్ సూచించారు.కార్యక్రమంలో ఏఈ ఉమా మహేశ్వరి,వైసీపీ నాయకులు కాకర్ల శీనా, శంకర్ రెడ్డి, ముకేష్ , ఆర్పి లక్ష్మీదేవి , ఉదయం మహిళా ఐక్యసంగం సభ్యులు పాల్గొన్నారు.తోపాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీలలో స్పెషల్ డ్రైవ్



శింగనమల,మేజర్ న్యూస్ : రాష్ట్ర డిప్యూటీ సీఎం పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు ఫిబ్రవరి 22,23 తేదీలలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు డీపీఓ నాగరాజు నాయుడు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ప్రతి ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్త సేకరించి గ్రామంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రంనకు తరలించడం జరిగింది.వాటినుండి వర్మి కంపోస్టు తయారు చేయనున్నట్లు తెలియజేశారు. శింగనమల మండలంలోని 19 గ్రామ పంచాయతీలలో ప్రతి ఇంటి నుంచి తడి చెత్త,పొడి చెత్త సేకరించి చెత్త నుండి సంపద తయారీ కేంద్రమునకు తరలించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ప్రతిరోజు తడి చెత్త,పొడి చెత్త క్లాప్ మిత్రలు ద్వారా ఇంటింటికి వెళ్లి స్వీకరించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు, డివిజనల్ పంచాయతీ అధికారి విజయకుమార్, పంచాయతీ విస్తరణాధికారి, పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**- మంత్రి క్యాంప్ కార్యాలయంలో 12 మంది బాధితులకు సవితమ్మ చెక్కులు పంపిణీ**



పెనుకొండ మేజర్ న్యూస్: పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీటవేసిం దని రాష్ట్ర బీసీ సంక్షేమం, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. పెనుకొండ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన 12 మంది బాధితు లకు రూ. 5,63,816 లక్షల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి చెక్కులను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా సీఎం చంద్రబాబు చికిత్స కోసం ఆసుపత్రులకు డబ్బు ఖర్చుచేసిన వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా చేయూతనివ్వడం హర్షించదగ్గ విషయమన్నారు. అధికారంలోకి వచ్చి 8 నెలల్లోనే అనేక సంక్షేమ పథకాలను తీసుకురావడం చంద్రబాబుకే సాధ్యమైందని మంత్రి సవిత తెలిపారు.ఈ కార్యక్రమంలో పెనుకొండ నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్వేకు ప్రజలు పూర్తిగా సహకరించండి : ఎంపీడీఓ



నార్పల,మేజర్ న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి 4 పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్ షిప్ సర్వేకు మండలంలోని ప్రజలందరూ సచివాలయ ఉద్యోగులకు సహకరించాలని ఎంపీడీఓ గంగావతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల ప్రజలందరూ సర్వేలో వాస్తవ సమాచారాన్ని సచివాలయ ఉద్యోగులకు అందివ్వాలని కోరారు. మండల గ్రామస్థాయి నుండి నిరుపేదలైన ప్రజలకు, సంఘముల్లో ఆర్థికంగా బలోపేతమైన వ్యక్తుల నుంచి ఆర్థిక మరియు మౌలిక సదుపాయాలు కల్పించడం ఈ సర్వే యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాలు యధావిధంగా ఉంటాయని ఎటువంటి అపోహలు పెట్టుకోకుండా సచివాలయ ఉద్యోగస్తులు తమ ఇండ్ల వద్ద వచ్చినప్పుడు ప్రతి ఒక్కరు తమ యొక్క వాస్తవ సమాచారాన్ని అందివ్వాలని కోరారు.

## లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై సమీక్ష సమావేశం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నందు శనివారం గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం మీద జిల్లా స్థాయి సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబీ దేవి అధ్యక్షతన సమావేశ మందిరంలో జరిగింది ఈ కార్యక్రమంలో డా.ఈ. బి .దేవి మాట్లాడుతూ..ముఖ్యంగా జిల్లాలో ఉన్న ప్రసార మాధ్యమాలు అయినటువంటి సినిమా థియేటర్ మరియు ఆకాశవాణి రేడియో దినసరి కార్యక్రమ ప్రసారాల్లో ఆయా కార్యక్రమాల విరామం మధ్యలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై తయారు చేయబడిన వీడియో మరియు ఆడియో క్లిప్పింగులను ప్రసారం చేసి ఆడపిల్లల విలువ ప్రజలకు తెలిపి తద్వారా జిల్లాలో లింగ నిష్పత్తిని మరియు ఆడపిల్లల పుట్టుకను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యుల సమక్షంలో వారు నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదేవిధంగా జిల్లాలో ఉన్నటువంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యాధికారులు వారి సమక్షంలో ప్రజలందరికీ మండల కేంద్రం పరిధిలో మరియు క్షేత్రస్థాయి నందు సిబ్బంది ద్వారా ఆడపిల్లల ప్రాముఖ్యతను తెలిపేలా కార్యక్రమాలు చేపట్టి ఆయా వివరాలను జిల్లా కార్యాలయానికి సకాలంలో పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇతర కమిటీ సభ్యులు గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై తమ తమ విలువైన అభిప్రాయాలను సమావేశం నందు చర్చించి తగు సూచనలు అందించారు ఈ కార్యక్రమంలో వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ యుగంధర్, ఎన్ హెచ్ ఎం ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవి శంకర్, ఆర్ బి ఎస్ కె ప్రోగ్రాం అధికారి డాక్టర్ నారాయణస్వామి, డాక్టర్ ని సార్ బేగం, డాక్టర్ రవి కుమార్ ,డాక్టర్ దీప్తి, డెమో త్యాగరాజు, గురుస్వామి, ఆర్టిటి అధికారి డాక్టర్ హరిణి, వేణు, వెంకటేష్, కిరణ్, శ్రీకాంత్, లీగల్ అడ్వైజర్ ఆషారాణి పాల్గొన్నారు.

## ప్రశాంతంగా శివరాత్రి వేడుకలను జరుపుకోవాలి - ఆర్డీవో



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం నియోజకవర్గంలోని తాడిమర్రి మండలం చిల్లవారిపల్లె గ్రామంలో ఈ నెల 26వ తేదీ నిర్వహించే శివరాత్రి ఉత్సవ వేడుకల్లో భాగంగా కాటి కోటేశ్వర స్వామి యొక్క వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవా లని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో చిల్లవారిపల్లె కు సంబంధించిన ఏడు కులాల కాపుల వారితోనూ, ముఖ్యమైన వారి పెద్దలతోనూ సమావేశమును నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డిఓ తో పాటు ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ కూడా పలు సూచనలను ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ 2021లో జరిగిన ఘర్షణలు పునరావతం కాకూడదని, భక్తి భావంతో ప్రశాంతమైన పండుగ వాతావరణంలో శివరాత్రి ఉత్సవ వేడుకలను నిర్వహించు కునేలా అందరూ సమన్వయంతో ఐక్యమత్యంతో నిర్వహించుకోవాలని వారు తెలిపారు. ఇందుకుగాను పండుగ ప్రశాంతంగా జరిగేందుకు, ఎటువంటి ఇబ్బందులు లేకుండా పోలీస్ బందోబస్తును కూడా ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం ఆర్డిఓ, డీఎస్పీ తో పాటు తాడిమర్రి మండలం చిల్లవారి పల్లి గ్రామానికి వెళ్లి అక్కడ కూడా ప్రజలతో ఏడు కులాల కాపులతో సమావేశాన్ని నిర్వహించి, శివరాత్రి పండుగ ఉత్సవ వేడుకలు ప్రశాంతంగా ఉండే విధంగా అందరూ సహకరించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో భాస్కర్ రెడ్డి ఎంపీడీవో రంగారావు, తాడిమర్రి ఎస్సై, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్ర - సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి



**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** విద్యార్థులు శాస్త్ర, సాంకేతికతను పెంపొందించుకొని గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ లక్ష్మి హారిక కోట పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని పాంచజన్య బ్రిలియంట్స్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన టెక్ ఫెస్ట్-2026 అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ లలితా లక్ష్మి హారిక కోట, మండల విద్యాశాఖ అధికారి గంగప్ప, పాఠశాల వ్యవస్థవక అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రాథమిక స్థాయి నుంచి 8 వ తరగతి వరకు విద్యార్థులు రూపొందించిన సుమారు 300 ప్రయోగాలను చేశారు. ఇందులో న్యాయమూర్తి రోబో టెక్, అడవుల సంరక్షణ, స్నో వరల్డ్, వర్కింగ్ నమూనాలను పరిశీలన చేశారు. అనంతరం న్యాయమూర్తి లలిత లక్ష్మి హారిక కోట మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల ఆలోచనలకు పునాదిగా ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రస్తుత వైజ్ఞానిక ప్రదర్శనలో పుస్తక రూపంలో ఉన్న ప్రాజెక్టు లే కాకుండా విద్యార్థులు స్వతహాగా సొంత ఆలోచన విధా నంతో తయారు చేసే విధంగా ఆసక్తి కలిగించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ ప్రాజెక్టు ప్రదర్శనలు ఎంతో అద్భుతంగా ఉన్నాయన్నారు. వీటితో పాటు టెక్ ఫెస్ట్ లో సేంద్రియ ఉత్పత్తుల ద్వారా పండించిన ధాన్యాలు, తృణధాన్యాల వాడకం, ఆరోగ్యం, గ్లోబల్ వార్మింగ్ తదితర వాటితో పాటు వివిధ పండుగల గురించి వివరిస్తు ప్రాజెక్టులు ప్రదర్శించడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా ఇలాంటి ప్రదర్శన ద్వారా విద్యార్థులలో విజ్ఞానం, మేధస్సు అభివృద్ధి చెందుతాయన్నారు. ప్రతి విద్యార్థి ఇష్టంతో కష్టపడి చదివితే అనుకున్న గమ్యాన్ని చేరడానికి సాధ్యం అవుతుందన్నారు. పాఠశాల అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు మాట్లాడుతూ మానవుని యొక్క మనుగడ, అభివృద్ధి, రాబోవు తరాలకు అనుగుణంగా ప్రకృతిని కాపాడడం కోసమే విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ నందకుమార్, అకడమిక్ డైరెక్టర్లు స్మిత, నందిత, హెచ్ఎం.గాయిత్రి, ఏఓ భాస్కర్, ఏహెచ్ఎంలు విజయేంద్ర, శశికళ, అబ్దుల్ రజాక్, సతీష్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాలికల భద్రత అవగాహన కార్యక్రమం



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని కేజీబీవీ, ఎస్.ఎస్.ఎస్.ఎం.ఆర్.ఎం పాఠశాలలా నందు బాలికలకు శనివారం భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలను ఉద్దేశించి సిడిపిఓ సాజిదా బేగం సమగ్ర స్వీయ రక్షణ, శిక్షణ నైపుణ్య కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, కేజీబీవీ పాఠశాల ఎస్.ఓ, మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్లు లక్ష్మీదేవి, విజయ కుమారి, పల్లవి, కరాటే మాస్టర్లు మురళీకృష్ణ, షేక్షావలి, రాజు కల్చరల్ టీమ్ 1,2 ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

# చిన్నారుల్లోని సృజనాత్మకతను వెలికితీయాలి

## – ఐసీడీఎస్ సూపర్ వైజర్ రజిత కొండసాని



గోరంట్ల, మేజర్ న్యూస్ : చిన్నారుల చిట్టి మెదళ్లలో వచ్చే ఆలోచనలు, ఊహలకు ఆకృతినిచ్చి, వాటికి సృజనాత్మకత జోడించాల్సిన బాధ్యత అంగన్వాడీ కార్యకర్తలపై ఉందని ఐసీడీఎస్ గోరంట్ల మండల సూపర్ వైజర్ రజిత కొండసాని అన్నారు. అంగన్వాడీ కార్యకర్తల 120 రోజుల సర్టిఫికెట్ శిక్షణ కోర్సు రెండో విడత కార్యక్రమం శనివారం ప్రారంభమైంది. గోరంట్లలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల్లో అంగన్వాడీలనుద్దేశించి ఆమె మాట్లాడారు. చిన్నారులకు సహజంగానే తమ చుట్టూ ఉన్న ప్రపంచాన్ని తెలుసుకోవాలనే కుతూహలం ఎక్కువగా కలిగి ఉంటారని పేర్కొన్నారు శిక్షణ తరగతులను ఎంఈఈ-2 గోపాల్ పరిశీలించారు. ట్రైనర్లు వివిధ అంశాలపై శిక్షణ ఇచ్చారు.

# సత్ప్రవర్తనతో నడుచుకోవాలి



ధర్మవరం/ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్: రౌడీషీటర్లు, పాతకేసులోని నింధితులు సత్ప్రవర్తనతో నడుచుకుని ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని టూటౌన్ సీఐ రెడ్డప్ప సూచించారు. ఈ మేరకు శనివారం టూటౌన్ సీఐరెడ్డప్ప సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లు, పాతకేసులోఉన్న నింధితులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ ప్రవర్తనపై నిరంతరం పోలీసుల నిఘా ఉంటుందని ఎలాంటి గొడవల వెల్లిన సమస్యలు సృ ష్టించిన, ప్రేరేపించినా అటువంటివారిపై చట్టపరమైన చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

# బీజేపీ కార్యకర్తను పరామర్శించిన మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు



ధర్మవరం మేజర్ న్యూస్: ధర్మవరం రూరల్ మండలం నడిమిగడ్డపల్లి గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త నరేష్ 5 రోజుల క్రితం తేలు కాటు కారణంగా అనంతపురం మార్క్ హాస్పిటల్‌లో చేరారు. ఈ విషయం తెలుసుకున్న మంత్రి నియోజకవర్గం ఇంచార్జ్ హరీష్ బాబు శుక్రవారం హాస్పిటల్‌ను సందర్శించి, నరేష్‌ను పరామర్శించారు. ఈ సందర్భంగా, హరీష్ బాబు నరేష్ యొక్క ఆరోగ్య పరిస్థితిని వైద్యుల నుండి అడిగి తెలుసుకున్నారు. వైద్యులను ప్రోత్సహిస్తూ, మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే నరేష్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన హరీష్ బాబు నరేష్ త్వరగా కోలుకుని ఆరోగ్యంగా తిరిగి గ్రామానికి చేరుతారు అని చెప్పారు. హరీష్ బాబు తో పాటు బిజెపి నాయకులు పోతుకుంట రాజా నేలకోట తండా చిరంజీవి, నరేష్ ను పరామర్శించారు.

# విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ



ధర్మవరం మేజర్ న్యూస్: పట్టణంలోని కొత్తపేట ప్రాథమిక ఆరోగ్య కేం ద్రంలో ఆదర్శ పాఠశాల విద్యార్థులకు శనివారం కంటి అద్దాలను పంపిణీచేశారు. ఇటీవల పాఠశాలలో ఆప్తాలమిక్ ఆఫీసర్ ఉరుకుందప్ప విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో కంటి చూపు మందగించిన విద్యార్థులను గుర్తించి కంటి అద్దాలను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డీఎంఅం డైహెచ్ సెల్వియాసాల్మాన్, వైద్యాధికారి డాక్టర్ పీబీ ప్రియాంక, సచివాలయ ఆరోగ్య కార్యకర్త మెహతాజ్, సీఓ మారుతికుమార్, ఆశాకార్యకర్త పాల్గొన్నారు.

# ఇష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత సాదించాలి

ధర్మవరం మేజర్ న్యూస్:ప్రతి విద్యార్థిని ఇష్టపడి చదివి మంచి ఉత్తీర్ణత శాతాన్ని తీసుకురావాలని కళాశాల చైర్మన్ బండి వేణుగోపాల్, ఇన్చార్జ్ ప్రిన్సిపల్ మహాలక్ష్మీలు సూచించారు. పట్టణంలోని ప్రభుత్వబాలికల జూనియర్ కళాశాలలో శనివారం సరస్వతి పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రతి విద్యార్థిని కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించి కళాశాలకు పేరుప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ప్రభుత్వం కూడా ప్రభుత్వ కళాశాల విద్యార్థులకు చేయూతనందిస్తోందన్నారు. అనంతరం కళాశాల ఆవరణంలో ఏర్పాటుచేస్తున్న షెడ్ నిర్మాణానికి విశ్రాంత కామర్స్ అధ్యాపకులు వసంతకుమారి రూ.3లక్షలు, బండి లక్ష్మీదేవి రూ.2.50లక్ష విరాళాలు అందజేశారు. దీంతో వారిని కళాశాల అధ్యాపకులు సన్మానించారు. అనంతరం విద్యార్థినిలు డ్యాన్స్ లు , సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.



# నిత్యావసర వస్తువుల పంపిణీలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

## – తహశీల్దార్ మారుతి



గోరంట్ల, మేజర్ న్యూస్ : నిత్యావసర ప్రజా పంపిణీ భాగంగా రేషన్ కార్డ్ లబ్దిదారులకు సక్రమంగా బియ్యం, చక్కెర, కంది బేడులు పంపిణీ చేయకుండా అక్రమాలకు పాలు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ జి. మారుతి తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. మండల ప్రజా సరిషత్ కార్యాలయం లో చౌకధాన్యం డీలర్లతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఇటీవల చౌకదాన్యపు డిపాలల్లో బియ్యం సక్రమంగా ఇవ్వకపోడంపై అనేక ఫిర్యాదు రావడం జరిగింది. ఈ సందర్భంగా తహశీల్దార్ మారుతి మాట్లాడుతూ చౌక దుకాణాల్లో బియ్యం పంపిణీ తూకాల్లో చాలా వ్యత్యాసంగా ఇస్తున్నట్లు వరుసగా ఫిర్యాదులు అందుతున్నాయని స్పష్టం చేశారు. సబ్సిడీ ధరలపై సరుకులు అందించాలని చేస్తున్న ప్రయత్నాలను తూట్ల పొడుస్తు వ్యవహరిస్తున్నారని, దీంతో ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధుల పట్ల ప్రజల్లో చులకన భావన ఏర్పడుతోందని పేర్కొన్నారు. ప్రతి చౌక దుకాణం బయట ధరల పట్టిక, స్టాకు వివరాలు పొందుపరుస్తూ బోర్డు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సూచనలు పాటించకపోతే ఎవరినీ ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో సి.ఎస్.డి.టి శ్రీధర్ శర్మ, వినియోగదారుల ఫోరం అధ్యక్షులు బాబయ్య, డీలర్లు పాల్గొన్నారు.

# అవయవ దానంపై అవగాహన సదస్సు



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : నేత్ర, అవయవ దానములపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంఘ సేవకురాలు డా మారు జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని వారు నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ వివిధ అంశాలపై అవగాహన సదస్సు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడిందని తెలిపారు. అందులో నేత్ర, అవయవ, రక్తదానం అనే అంశాలు విద్యార్థులకు ఎంతో ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని తెలిపారు. అనంతరం ఈ అంశాలపై వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌడేశ్వరి దేవి సేవా సమితి ఆర్గనైజర్ బీరే శ్రీరాములు, రెడ్ క్రాస్ సంస్థ ఉపాధ్యక్షులు పోలా ప్రభాకర్, డాక్టర్ సికిందర్, రెడ్ క్రాస్ యాక్టివిస్ట్ డాక్టర్ సత్య నిర్ధారణ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ గోపాల్ నాయక్, డాక్టర్ చిట్టెమ్మ, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, కేత లోకేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలి



ధర్మవరం/ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్: పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని సీపీఐపట్టణ కార్యదర్శి రవికుమార్, ఏపీచేనేత కార్మికసంఘం జిల్లా కార్యదర్శివెంకటనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని గూడెడ్కెట్టాలలో ఇంటిస్థలం లేని వారితో దరఖాస్తులను శనివారం తీసుకున్నారు. గ్రామాల్లో మూడుసెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు చొప్పున ఇళ్లపట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షలు ఇచ్చి ఇసుక, సిమెంట్, ఇనుము ప్రభుత్వం ఇవ్వాలన్నారు. 10 ఏళ్ల పాటు నివాసముంటున్న ఇళ్లకు పట్టాలు ఇవ్వాలన్నారు. దరఖాస్తులు పూర్తి చేసి మార్చి3వతేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పేదలు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎర్రం శెట్టిరమణ, చేనేత కార్మికసంఘం జిల్లా గౌరవాధ్యక్షులు గుర్రం వెంకటస్వామి, నాకులు శ్రీనివాసులు, వేణుగోపాల్, కొండ పాల్గొన్నారు

# 6వతరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

ధర్మవరం మేజర్ న్యూస్: పట్టణంలోని మోడల్స్కూల్లో 2025-26 సంవత్సరం 6వతరగతి ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రిన్సిపల్ పద్మశ్రీ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మార్చి 31వతేదీలోగా ఆన్లైన్ల దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రవేశపరీక్ష ఏప్రిల్ 20వతేదీ ఉంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రూ.75, బీసీ, ఓసీలకు రూ.150 పరీక్ష ఫీజు చెల్లించాలన్నారు. మరిన్ని వివరాలకు 7981171568, 7799004659, 6305974274 నెంబర్లకు ఫోన్ చేయాలన్నారు.

# మోడల్ స్కూల్ లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి



చెన్నె కొత్తపల్లి:( మేజర్ న్యూస్) మండల కేంద్రంలోని ఏపీ మోడల్ స్కూల్ లో ఆరవ తరగతిలోప్రవేశ కోసం నోటిఫికేషన్ విడుదలైనట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ వి. స్వర్ణలత శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 25 నుండి అప్లికేషన్లు స్వీకరించడం జరుగుతు దని పేర్కొన్నారు. అప్లికేషన్లు స్వీకరించడానికి మార్చి 31న ఆఖరి తేదీ నిర్ణయించడం జరిగింది అన్నారు. ఏప్రిల్ 20న అడ్మిషన్ టెస్ట్ ఉంటుందని అన్నారు ఆసక్తికర విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత అన్నారు.

# పద్మశ్రీ మందకృష్ణను కలిసిన టిడిపి నేతలు



శింగనమల,మేజర్ న్యూస్ :సామాజిక ఉద్యమ నేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణను టిడిపి నేతలు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. టిడిపి సీనియర్ నాయకులు ఆకుల ఆంజనేయులు,రాష్ట్ర టిడిపి తెలుగు యువత అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ఆధ్వర్యంలో శాలువా కప్పి ఫ్లవర్ బొకే అందించి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ టిడిపి నాయకులు ఆకుల ఆంజనేయులు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు,ఎమ్మార్పీయస్ సీనియర్ నాయకులు చిన్న ఆంజనేయులు,టిడిపి నాయకులు దాసరి గంగాధర్, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, అనంతపురం పార్లమెంట్ తెలుగు రైతు కార్యదర్శి తలారి తిప్పన్న, రంగస్వామి, దండు ప్రకాష్ ,నవీన్,అమర్‌నాథ్, మజ్జిగ నాగార్జున పాల్గొన్నారు.

# విద్యార్థులు కంటి పట్ల జాగ్రత్తలు పాటించాలి

## – డిప్యూటీ డిఎంఎల్‌హెచ్ఓ డాక్టర్ సేల్వియా సల్మాన్



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : విద్యార్థులు అందరూ కంటిపట్ల జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సెల్వియా సాల్మాన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని కొత్తపేట పరిధిలోని ఆదర్శ పాఠశాల యందు విద్యార్థులకు గతంలో కంటి పరీక్షలను ఆప్తాలమిక్ ఆఫీసర్ ఉరుకుందప్ప వైద్య చికిత్సలను అందించారు అని, ఇందులో భాగంగా కంటి లోపం ఉన్నవారు అందరికీ కంటి అద్దాలను పంపిణీ చేశారు. అనంతరం కంటి పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను గూర్చి విద్యార్థులకు వివరించడం జరిగిందని తెలిపారు. విద్యార్థుల చదువుకు కంటి భాగం ఎంతో ముఖ్యమని, ఆ కంటి చూపు సరిగా లేకున్నప్పుడు కంటి డాక్టర్ వద్ద వైద్య చికిత్సలు అందించుకోవడం ఉత్తమమైన పని అని వారు తెలిపారు. అందుకే ప్రభుత్వం ఉచితంగా కంటి వైద్య చికిత్సలను విద్యార్థులకు అందజేస్తూ, అద్దాలను పంపిణీ చేయడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక, పాఠశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ, సచివాలయ ఆరోగ్య కార్యకర్త మెహతాజ్, సిఓ మారుతి కుమార్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేపల ఉత్పత్తి ద్వారా మత్స్యకారులకు జీవనోపాధి కల్పిస్తాం

## – బుక్కపట్నం చెరువులోకి 1.68 లక్షల చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

కొత్త చెరువు మేజర్ న్యూస్ : చేపల ఉత్పత్తి ద్వారా మత్స్యకారులకు జీవనోపాధి కల్పించి ఆ కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కొత్తచెరువు మండలంలోని బుక్కపట్నం చెరువులోకి 1లక్షా 63 వేల చేప పిల్లలను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చెరువులోకి వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలోనే రెండోవ అతిపెద్ద చెరువు అయినా బుక్కపట్నం చెరువుకు హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలు నింపి తే చుట్టుపక్కల ప్రాంతాల్లోని సుమారు 12వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందన్నారు. ఈ చెరువు విస్తీర్ణం 2200 కిలోమీటర్ల ఉంటుందని తెలిపారు. ఈ చెరువు పూర్తిగా నింపితే, అందులో ఉన్న చేపల వేటతో ఉపాధి పొందుతున్న మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని అన్నారు. అంతేకాకుండా చేపల ఉత్పత్తియే కాకుండా చేపల ఎగుమత్తుతో ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందన్నారు. మత్స్యకారులు తమ కుటుంబాలను పోషించుకునేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలను



తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మండల కన్వీనర్లు శ్రీనివాసులు, రామకృష్ణ టిడిపి సీనియర్ నాయకులు సాలెక్క గారి శ్రీనివాసులు , సామకోటీ ఆదినారాయణ , జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్ , పూల శివ బుక్కపట్నం టిడిపి పట్టణ కన్వీనర్ వెంకట్రాముడు , రాధమ్మ ,భాగ్య , స్టోర్ డీలర్ మంజు సుధీర్‌బీ కిరన్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవనం ఏర్పాటు చేయాలి

కదిరి రూరల్, మేజర్ న్యూస్ :కదిరి పట్టణంలో ఎస్టీ,ఎస్సీలు సభలు సమావేశాలు నిర్వహించుకోవడానికి గతంలో ప్రభుత్వం స్థలం కేటాయించిందని ఆ స్థలం నందు భవన నిర్మాణం ప్రభుత్వం చేపట్టాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు రాంప్రసాద్ నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఎస్సీ ఎస్టీలకు స్మశాన వాటికలు లేక కారణంగా ఎవరైనా మరణిస్తే అంత్యక్రియలకు నానా ఇబ్బందులు పడాల్సి వస్తుంది అని, మండల కేంద్రాలలో కొందరు అంత్యక్రియల కోసం ఇచ్చిన భూమిని కబ్జాలకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. అలాగే ప్రభుత్వం ఆ భూమిని స్వాధీనం చేసుకొని స్మశాన వాటి కలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కు ఇటీవల నిర్వహించిన ప్రజా దర్బార్ లో విన్నవించడం జరిగిందని, ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.

## ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాలపాటిదిన్నె శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం సందర్భంగా ఉదయం లో ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయ శుద్ధి, ప్రత్యేక అలంకరణ, అభిషేకాలు, అర్చనలు, లతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. వివిధ ప్రాంతాల నుండి భక్తాదులు విచ్చేసి స్వామివారిని దర్శించుకుని ముక్కు బడులు చెల్లించారు. తరలివచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందుకున్నారు. భక్తాదులకు ఆలయ ఈవో రవీంద్ర ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాతలు ఆలయ అభివృద్ధికి అన్నదాన కార్యక్రమానికి విరాళాలు అందజేశారు.

## ఇంటింటా చెత్త సేకరణ



నంబులపూలకుంట మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు నంబులపూల కుంట మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో ఈనెల 15 నుండి ఇంటింటి నుండి చెత్త సేకరణ ప్రారంభించడం జరిగింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు 22, 23 తేదీ లలో ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమం ముమ్మరంగా చేపట్టాలని తెలుపడంతో అన్ని పంచాయతీల్లో ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు. అన్ని పంచాయతీలలో ప్రతి రోజూ ఉదయం ఇంటింటా తడిచెత్త పొడి చెత్త సేకరించి చెత్త నుండి సంపద తయారీ కేంద్రానికి తరలించి అక్కడ తడి చెత్త ను వర్మీకంపోస్టు కు ఉపయోగించి పొడి చెత్త ప్రతి గురువారం అమ్మి గ్రామ పంచాయతీ కి జామ చే యడం జరుగుతుంది. ఇంటింటా చెత్త సేకరణ నిరాటంకంగా ప్రతి గ్రామ పంచాయతీలో కొనసాగేలా చర్యలు తీసుకోవడం జరిగింది. ఇది సక్రమంగా అమలు జరిగితే అన్ని గ్రామాలు చూడ చక్కని గ్రామాలుగా తయారు అవుతాయి ఏవిదంగా స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర గా తయారు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం. ఆ ఆశయం మనం అందరం కలిసి పనిచేయాలని కోరడమైనది.

## సర్వేను పరిశీలించిన ఎంపీడీవో



నల్లచెరువు,మేజర్ న్యూస్ : ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా జరుగుతున్న పీ4 సర్వే ప్రక్రియను శనివారం కే పూలకుంట, నల్ల చెరువు సచివాలయం 2 యందు ఎంపీడీవో రఘునాథ్ గుప్తా పరిశీలించారు. సర్వే జరుగుతున్న విధానం, ప్రజల స్పందన అడిగి తెలుసుకున్నారు. సున్నా పేదరికం మే లక్ష్యంగా సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటింటికి వెళ్లి వారి మౌలిక వసతులు, దరిద్ర రేఖకు దిగువన ఉన్న వారిని గుర్తించడం కోసం సర్వే లో పలు అంశాలు ద్వారా సమాచారం గుర్తించ వచ్చునని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వారి వెంట సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కలిసికట్టుగా నేరాలు నియంత్రిద్దాం : ఎస్ఐ

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ :ప్రజలు అప్రమత్తంగా ఉండి అసాంఘిక శక్తులకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులకు మండల ప్రజలు సహకరించాలని ఎస్సై మల్లికార్జున రెడ్డి సూచించారు. శనివారం స్థానిక వైయస్సార్ సర్కిల్ లో సమావేశమైన ఆయన పలు సూచనలు చేశారు. నేర ప్రవృత్తి కలిగి ఉన్న వ్యక్తులు అసాంఘిక కార్యకలాపాలకు అలవాటు పడిన వ్యక్తుల కదలి కలపై ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. అజాగ్రత్తగా ఇళ్లకు తాళాలు వేయకుండా ఎక్కడికి వెళ్లొద్ద ని సూచిం చారు. చోరీలు



ఇతర నేరాలను అరి కట్టడం లో ప్రజలు సహకరిం చాల న్నారు. సమా వేశంలో పోలీసుల తో పాటు మండల కేంద్ర వాసులు పాల్గొన్నారు.

## బుక్కపట్నం డిగ్రీ కళాశాలలో జాబ్ మేళా



బుక్కపట్నం మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు శ్రీ సత్య సాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో జిల్లాలో వున్న నిరుద్యోగ యువతీ యువకులు కొరకు శ్రీ సత్య సాయి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, బుక్కపట్నం, శ్రీ సత్య సాయి జిల్లా యందు ఫిబ్రవరి 24 వ తేదీన జాబ్ మేళా ను నిర్వహిండం జరుగుతుంది. 4కంపెనీల ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి పదో తరగతి ఇంటర్ డిప్లమా డిగ్రీ ఐటిఐ పీజీ పూర్తి చేసి 18 నుంచి 35 సంవత్సరలు లోపు ఉన్న వారు అర్హులు అని తెలియజేశారు. ఇంటర్వ్యూ కి హాజరయ్యే అభ్యర్థులు తమ బయో డేటా తో పాటు , ఆధార్ కార్డ్, విద్యార్హత పత్రాలు తీసుకొని ఉదయం తొమ్మిది గంటలకి హాజరు కాగలరని తెలిపారు. కావున జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులు ఈ ఉద్యోగ మేళా కి హాజరై ఉపాధి పొందగలరని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ మక్బూల్ హుస్సేన్ మరియు, జిల్లా నైపుణ్యా అధికారి హరి కృష్ణ తెలియజేసారు.

## మండలంలో పారిశుధ్య పనులు



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండలం పరిధిలోని పంచాయతీలలో శనివారం తడి చెత్త పొడి చెత్త తో పరిశుభ్రత కార్యక్రమాన్ని మండలం పరిధిలో పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో చేపట్టారు ఈ కార్యక్రమంలో వివిధ పారిశుద్ధ పనులు చేస్తూ సమాజంలో గ్రామాలలో పరిశుభ్రతగా ఉంచుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు

## నేడు పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం

తాడిపత్రి మేజర్ న్యూస్ :విద్యుత్ సరఫరాకు ఆదివారం పలుచోట్ల అంతరాయం కలుగునట్లు పట్టణ విద్యుత్ ఏఈ వీరాంజనేయులు, రూరల్ ఏ ఈ సుదర్శన్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆయా సబ్ స్టేషన్ల పరిధిలో మరమ్మత్తుల కారణంగా పట్టణ పరిధిలో నంద్యాల రోడ్డు, కడప రోడ్డు, ఎల్లనూరు రోడ్డు ప్రాంతాల్లో ఉదయం 8 నుండి 11గం వరకు అలాగే రూరల్ పరిధిలో ఎర్రగుంటపల్లి, దిగువపల్లి, ఆటోనగర్, ప్రాంతాలలో ఉదయం 8 నుండి12గం, వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

## ఆలయానికి ప్రత్యేక ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు



లేపాక్షి, మేజర్ న్యూస్: స్థానిక దేవాలయం దుర్గ వీరభద్ర పాపినేశ్వర స్వామి ఆలయం కు విద్యుత్ శాఖ అధికారులు శనివారం ప్రత్యేక ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేశారు. ఆలయంకు ప్రత్యేకం గా 25 కేవిఏ విద్యుత్ ట్రాన్స్ పార్మర్ ఏర్పాటు చేసి నిరంతర విద్యుత్ సరఫరా చేయడానికి వీలు కల్పించారు. ఈ సందర్భంగా ఏఈ వెంకటేశులు మాట్లాడుతూ లేపాక్షి ఆలయం కు విచ్చేసే విఐపిలను దృష్టిలో వుంచు కోవడమే కాకుండా పర్యాటకు లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా చేయాలనే ఉద్దేశ్యంతో ప్రత్యేక ట్రాన్స్ ఫార్మర్ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గతంలో ఆలయంతో పాటు ప్రజలకు, రైతులకు ఒకే ట్రాన్స్ ఫార్మర్ నుండి విద్యుత్ సరఫరా చేసే వార మని తెలిపారు. దీని వల్ల విఐపిలు దర్శ నంకు వచ్చినప్పుడు మధ్యలో విద్యుత్ లేక ఇబ్బందులు పడుతుం దేవారని, ప్రస్తుతం ప్రత్యేక ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుతో ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా దర్శించుకునే అవకాశం కలుగుతుం దని ఆయన పేర్కొన్నారు. లైన్ ఇన్స్పెక్టర్ సుదర్శన్, లైన్మెన్ షామిద్, ప్రభాకర్ ఉన్నారు.

## వార్డుల్లో పర్యటించిన మున్సిపల్ చైర్మన్, డిఇ



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూ పురం మున్సిపాలిటీ పరిధిలో 9, 10 వ వార్డులలో లక్ష్మీపురం మరియు ఎన్జీవో లే అవుట్ నందు వార్డు పర్యటనలో భాగంగా పార్క్, రోడ్లు, కాలువలు, శానిటేషన్, స్ట్రీట్ లైటింగ్, నీటి సమస్యలపై ప్రజలును అడిగి తెలుసు కొని, వారి సమస్యలను త్వరితగతిన పూర్తి చేస్తామని మునిసిపల్ చైర్మన్ డి.ఈ రమేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ మంజుల, టిడిపి నాయకులు దుర్గా నవీన్, ఆదిల్, ఆంజనేయులు, వెంకటేష్, ప్రసాదప్ప, యుగంధర్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు రోడ్డు నియమాలు తప్పనిసరి పాటించాలి

### – రూరల్ సీఐ రాజకుమార్



మడకశిర మేజర్ న్యూస్ : ఆటో డ్రైవర్లు పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కించుకోకూ డదని రూరల్ సీఐ రాజ కుమార్ డ్రైవర్లకు సూ చించారు. స్థానిక పట్టణంలోని వాల్మీకి సర్కిల్ వద్ద శనివారం రోడ్డు నియమాలపై ఆటో డ్రైవర్లకు ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోలో ప్రయాణికులను పరిమితికి మించి ఎక్కించ ుకోకూడదని ప్రయాణికుల పట్ల మర్యాదగా డ్రైవర్లు ప్రవర్తించాలని ఆయన సూచించారు. వాహనదారులు తప్పనిసరి రోడ్డు నియమాలు పాటిస్తూ, వాహన పత్రాలను తమ వెంట తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో చంద్రన్న మార్క్ కనిపిస్తోంది

- చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాకే గ్రామాలకు రోడ్లు వస్తున్నాయి
- సీసీ రోడ్డు పనుల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- రాప్తాడు మండలం, అయ్యవారిపల్లిలో 40లక్షలతో సీసీ రోడ్డుకు భూమిపూజ

**చెన్నై కొత్తపల్లి:( మేజర్ న్యూస్) :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 8నెలల లోపే ముఖ్యమంత్రి చంద్రబాబు మార్క్ కనిపిస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మండలం అయ్యవారిపల్లి గ్రామంలో 40లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి ఆమె భూమి పూజ చేశారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు పంచాయతీ సర్పంచ్, నాయకులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డు సమస్యతో ఇబ్బంది పడుతున్నామని గ్రామస్థులు ఎమ్మెల్యే పరిటాల సునీత దృష్టికి తీసుకెళ్లగా, దీనిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి.. జిల్లా పరిషత్ 15వ ఆర్థిక కమిషన్ ద్వారా నిధులు తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో 40లక్షలు మంజూరు కాగా శనివారం రోజు రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో అనేక గ్రామాల్లో రోడ్లు లేక ఒకవేళ ఉన్నా అవి గుంతలమయం కావడంతో చాలా ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక గ్రామాల అభివృద్ధి పై దృష్టి సారించిందని.. ఇందులో మొదటి ప్రధాన్యత రోడ్ల నిర్మాణాలకే



ఇచ్చిందన్నారు. అందుకే రాప్తాడు నియోజకవర్గంలో చాలా గ్రామాలకు రోడ్లు వచ్చాయన్నారు. సీసీ రోడ్లు, బీటీ రోడ్లు పెద్ద ఎత్తున వేస్తున్నట్టు చెప్పారు. ఇదంతా ముఖ్యమంత్రి చంద్రబాబు వలనే సాధ్యమవుతోం దన్నారు. రానున్న రోజుల్లో రోడ్ల సమస్యలు లేకుండా చేస్తామని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

హెచ్ఎన్ఎస్ఎస్ మెయిన్ కెనాల్ లైనింగ్ పనులు

## జూన్‌లోపు పూర్తి చేయాలి : కలెక్టర్



పుట్టపర్తి మేజర్ న్యూస్: హెచ్ఎన్ఎస్ఎస్ మెయిన్ కెనాల్ లైనింగ్ పనులు జూన్ నెల 10 లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత ఇంజినీర్లను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో శ్రీ సత్య సాయిజిల్లా లో హంద్రీనీవా సుజల స్రవంతి ప్రధాన కాలువకు లైనింగ్ పనులు సంబంధించిన మ్యాపులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి ఎకరాకు మరియు చివర ఆయకట్టు ఉన్నంతవరకు నీళ్లు ఇవ్వాలని ఆదేశించారని,నీళ్లు ఇవ్వడానికి ఫేస్ -2 పనులు 260 కిలోమీటర్ నుండి 404 కిలోమీటర్ వరకు లైనింగ్ పనులు త్వరితగతినపూర్తి చేయాలని ఇంజనీర్లను ఆదేశించారు. మడకశిర కాలువ పైన చెరువులన్నిటికీ నీరు అందజేయాలని జిల్లా కలెక్టర్ సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. జిల్లాలో లైనింగ్ పనులు పేస్ -2 నందు వేగవంతంగా జరగాలని ఇంజనీర్లను ఆదేశించారు. జిల్లాలో 260 కిలోమీటర్ల నుండి 404 కిలోమీటర్ల వరకు హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ లైనింగ్ పనులు చేపడుతున్నామని, సికేపల్లి, కొత్తచెరువు, పుట్టపర్తి, బుక్కపట్నం, ముదిగుబ్బ, తలుపుల, ఎన్పి కుంట, పుంగనూరు బ్రాంచ్ కెనాల్ కదిరి, నల్లచెరువు, తనకల్లు, మడకశిర బ్రాంచ్ కెనాల్, హిందూపూర్, లేపాక్షి, చిలమత్తూర్, పరిగి, మడకశిర మండలాలలో పనులు చేపడుతున్నామని కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్సీ రాజ స్వరూప్ కుమార్,ఈఈ వెంకటేష్ శెట్టి, మురళి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు సన్నద్ధం కండి

- జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి
- భక్తిశ్రద్ధలతో సరస్వతి పూజ



రాయదుర్గం, మేజర్ న్యూస్: మార్చి నెలలో ప్రారంభం అయ్యే ఇంటర్ మీడియట్ పరీక్షలకు సన్నద్ధం కావాలని కళాశాల ప్రిన్సిపాల్ డా.టి. విజయలక్ష్మి విద్యార్థులకు తెలిపారు. మార్చి1వ తేదీన ఇంటర్ మీడియట్ మొదటి సంవత్సరం, మార్చి 3న ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఫబ్లిక్ పరీక్షలు జరుగుతున్న సందర్భంగా శనివారం కళాశాలలో సరస్వతి పూజ భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల పరీక్షా హాల్ టికెట్లను పూజలో ఉంచి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టంతో, కష్టపడి బాగా చదివి పరీక్షలకు సన్నద్ధం కావాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు వెళ్లుటలో పాటించాల్సిన సమయపాలన, జాగ్రత్తల గురించి ఆమె సవివరంగా తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

## వైభవంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం

- ప్రధాన అర్చకులు, గురుస్వామి బ్రహ్మశ్రీ కైప ద్వారకనాథ్ శర్మ



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని చెరువు కట్ట, శివాలయం వీధిలో వెలసిన శ్రీ కాశీ విశాలాక్షి సహిత శ్రీ కాశీ విశ్వనాథ స్వామి వారి ఆలయంలో సాయంత్రం ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ కైప ద్వారకనాథ శర్మ ఆధ్వర్యంలో శ్రీ పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించుకున్నారు. ఈ కళ్యాణ మహోత్సవ వేడుకలు దాదాపు రెండు గంటలసేపు భక్తి వాతావరణం లో నెలకొన్నాయి. పట్టణంలోని భక్తాదులు, దాతల సహాయ సహకారాలతో ఈ కళ్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహించడం శుభదాయకమని అర్చకులు తెలిపారు. మానవుని ప్రయత్నానికి దైవ ఆశీస్సులు తప్పనిసరిగా ఉంటేనే విజయవంతం అవుతుందని తెలిపారు. వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ ప్రధాన అర్చకులు ద్వారకనాథ్ శర్మ వారి శిష్య బృందం నిర్వహించిన ఈ కళ్యాణ మహోత్సవ వేడుకలు భక్తాదులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విశేష భక్తాదుల తో, తదుపరి ఎన్డీఏ కార్యాలయ మంత్రి ఇన్చార్జ్ హరీష్ బాబు, జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి కూడా ఈ వేడుకలకు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన వీరిని అర్చకులు ఘనంగా స్వాగతించారు. అనంతరం అన్న ప్రసాద వితరణతో కార్యక్రమం ముగిసింది. ఈ కళ్యాణోత్సవ వేడుకలకు వందనాలు మంది భక్తాదులు, దాతలు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఏపీఎంపీఏ జిల్లా వార్షికోత్సవ సదస్సుకు ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు ఆహ్వానం



హిందూపురం మేజర్ న్యూస్:-అనంతపురం నగరంలోఈనెల 25న జరుగు ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రైవేట్ మెడికల్స్ ప్రాక్టీసర్స్ వెల్ఫేర్ అసోసియేష న్( గ్రామీణ ప్రైవేట్ వైద్యులు) 30 వ వార్షికోత్సవ వేడుకలకు హాజరు కావాలని కోరుతూ హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కు ఆహ్వానపత్రికను ఎమ్మెల్యే పిఏ బాలాజీకి అందజేశారు. ఈ సందర్భంగా ఏపిఎం పిఏ రాష్ట్ర అధ్యక్షుడు జి.ఎస్.ప్రసాద్, కార్యదర్శి సుధాకర్,జాయింట్ సెక్రెటరీ వై.డి.వర్మ,,హిందూపూర్ డివిజన్ అధ్యక్షుడు గోవిందరాజులు,ట్రెజరర్ ఆంజనేయులు,కన్వీనర్ షబ్బీర్ భాష తదితరులు హిందూపురం పట్టణంలోని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ స్వగృహానికి వెళ్లి ఎమ్మెల్యే పి ఎ బాలాజీ కి ఏపీఎం పి ఏ 30 వ వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానని పిఏ తెలిపారు.



## పురవీధుల్లోకి రథోత్సవం..

- ఊరేగింపు స్థానంలో బ్రహ్మరథోత్సవాన్ని ఉంచిన తలారులు
- ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ ప్రత్యేక పూజలు

లేపాక్షి, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో ఈ నెల 25 నుండి 1వ తేదీ వరకు జరిగే లేపాక్షి దుర్గా పాపనేశ్వర వీరభద్ర ఆలయం మహా శివరాత్రి ఉత్సవాలకు శనివారం మొదటి అడుగు వేశారు. బస్టాండ్ ఆవ రణంలో శివపార్వతుల బ్రహ్మరథోత్స వాన్ని సాంప్రదాయ బద్ధంగా ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమ నందన్ ఆధ్వ ర్యంలో రథోత్సవానికి పూజలు నిర్వహించి, ఊరేగింపు మొదలయ్యే స్థానంలో రథాన్ని ఉంచారు. ఈ ఏడాది పెద్ద ఎత్తున మహా శివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరగడమే కాకుండా రథోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని చైర్మన్ తెలిపారు. ఈ ఏడాది రథోత్సవం హిందూ పురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వ హించడంతోపాటు ప్రత్యేక అలంకరణ కూడా ఎమ్మెల్యే బాధ్యత తీసుకున్నట్టు చైర్మన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆది నారాయణ, సీనియర్ జర్నలిస్ట్ రాంప్రసాద్ , గ్రామ పెద్దలు రథోత్సవ నిర్వహణ సభ్యులు పాల్గొన్నారు.

# పాఠశాలకు రూ.20 వేలు విలువైన ఆమ్ప్లిఫైర్ బహుకరణ

## గ్రామ పెద్దల సమక్షంలో పాఠశాలకు అందజేసిన ఈడిగ సురేష్ గౌడ్

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి అయినటువంటి తిమ్మాపురం గ్రామానికి చెందిన కంబగౌని సురేష్ గౌడ్ గ్రామంలోని జడ్పీహెచ్ పాఠశాలకు స్పీకర్ ను బహుకరించాడు. శనివారం జడ్పీహెచ్ పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బోయ బసప్ప, పాఠశాల హెచ్ఎం నారాయణరెడ్డి, నక్క ఓబులేసు ఉపాధ్యాయులు మనోహర్ గ్రామ పెద్దలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ప్రజల భాగస్వామ్యంతో మౌలిక సదుపాయాలు కల్పన జరగడం మంచి పరిణామం అన్నారు. గ్రామ పెద్దలు కలిసికట్టుగా పాఠశాలకు కావలసిన సదుపాయాలు కల్పనకు ముందుకు రావడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాలలో వివిధ కార్యక్రమాలకు స్పీకర్ లేక చెప్పే విషయాన్ని అందరికీ చేరలేగా పోయిందన్నారు. ఈ విషయాన్ని తెలియజేసిన వెంటనే గ్రామానికి చెందిన పోస్టర్ అసిస్టెంట్ సురేష్ గౌడ్ స్పీకర్ను



సమకూర్చాడని కొనియాడారు. అనంతరం సురేష్ గౌడ్ మాట్లాడుతూ పాఠశాలకు మరిన్ని మౌలిక సదుపాయాల కల్పన గురించి విద్యార్థులకు అవసరమైన విషయాలని తమ దృష్టికి తీసుకువస్తే తమవంతు ప్రయత్నంగా సమకూర్చే ప్రయత్నం చేస్తామని స్పష్టం చేశారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో అధ్యాపక బృందం సురేష్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ప్రసాద్ ఈడిగ, గంగాధర్ గౌడ్, డిష్ పుల్లయ్య, నక్క ఓబులేష్, నేసే వెంకటేష్, వలి, ఆదిశేషు, ఆంజనేయులు, నాగన్న, నాగాంజనేయులు, బోయ సుంకప్ప, నక్క ఓబుళపతి, తలారి అంజి, పాఠశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై దాడికి పాల్పడిన వారిని శిక్షించాలి

## ఎస్సీ ఎస్టీ జేఏసీ సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి డిమాండ్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లాలోని కూడేరు మండలం కడదరకుంట గ్రామంలో దళితులపై కురుబ సామాజిక వర్గానికి చెందిన వారు దాడికి పాల్పడిన సంఘటనకు సంబంధించి కఠినంగా శిక్షించాలని ఎస్సీ ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకేహరి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన శనివారం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కడదరకుంట గ్రామానికి చెందిన ఆదిలక్ష్మి, రమేష్, ఆదినారాయణ, పెద్దన్న తదితరులను ఆయన పరామర్శించారు. అనంతరం ఆసుపత్రి వద్ద మీడియా సమావేశంలో మాట్లాడారు. దళితులకు రక్షణ కరువైందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వ్యవసాయ పొలానికి సంబంధించి ఒక్కసారిగా కురుబ సామాజిక వర్గానికి చెందినవారు రాళ్లు కట్టలు రోడ్లతో దాడులకు పాల్పడి కులం పేరుతో దూషించారని ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ అంశానికి సంబంధించి దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రధానంగా ఇలాంటి సంఘటనకు సంబంధించి పోలీసులు ఇప్పటివరకు కనీస చర్యలు తీసుకోకపోవడం పోలీసుల సమక్షంలోనే వారు దాడికి పాల్పడడం అత్యంత బాధాకరమని ఆయన ఆవేదనను వ్యక్తం చేశారు. కనీసం ఇప్పటివరకు ఈ అంశానికి సంబంధించి పోలీసులు విచారణ కానీ వారిపై చర్యలు గాని తీసుకోకపోవడం వెనుక



ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. దళితులపై దాడులు జరుగుతున్న అధికార యంత్రాంగం చర్యలు తీసుకోకపోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. బాధితులకు న్యాయం జరిగేంతవరకు తమ పోరాటం కొనసాగుతుం దని ఆయన తెలియజేశారు. ఈ అంశానికి సంబంధించి జిల్లా ఎస్పీని శనివారం సాయంత్రం కలిసామన్నారు. బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశామన్నారు. దళితులపై దాడులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దాడులు జరగకుండా అడ్డుకోవాల్సిన అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కడదరకుంట గ్రామ దళితులు తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటి చెత్త సేకరణకు పకడ్బందీ చర్యలు

## ఉరవకొండ పంచాయితీ కార్యదర్శి గౌస్ సాహెబ్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు పంచాయితీ కార్యదర్శి గౌస్ సాహెబ్ తెలిపారు . శనివారం పట్టణంలోని పలు కాలనీల్లో ఇంటింటి చెత్త సేకరణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు. పట్టణంలోని నెహ్రూ నగర్, సత్యనారాయణ పేట ప్రాంతాల్లో ఇంటింటి చెత్త సేకరణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. చెత్తను సమర్థంగా నిర్వహించడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ప్రజలకు వివరిస్తున్నట్లు వెల్లడించారు. తడి చెత్త, పొడి చెత్త వేరుచేసి ఉంచితే పంచాయతీ సిబ్బంది ఇంటింటికి వచ్చి చెత్త సేకరిస్తుందని ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ వ్యర్థాలు వేరు చేయడం, తడి చెత్త, పొడి చెత్త విభజన వంటి అంశాలపై ప్రజలకు మార్గ నిర్దేశం చేస్తున్నట్లు చెప్పారు. పట్టణ ప్రజలు తమ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. నిర్దేశిత రోజుల్లో చెత్తను సకాలంలో అందజేయాలని పంచాయతీ అధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజలందరి భాగస్వామ్యంతో పట్టణంలో పరిశుభ్రత ప్రమాణాలను అందుకోగలమని, స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ కార్యోన్ముఖులు కావాలని పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ తెలిపారు.



# నిరుపేద దళిత కుటుంబాలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలి

## ఆర్డీవో కార్యాలయం ఎదుట దళిత సంఘాల ధర్నా

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** అర్హులైన నిరుపేద దళిత కుటుంబాలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని ఎమ్మార్పీఎస్ ,దళిత సంఘాలు, మున్సిపల్ ఎస్సీ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనంతపురం డివిజన్ ఆర్ డి ఓ ఆఫీస్ వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ జిల్లాలో అర్హత కలిగిన దళిత కుటుంబాలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలన్నారు. ప్రతి దళిత కుటుంబానికి పట్టణాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇల్లు స్థలాలు మంజూరు చేసి, ఇల్లు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉప్పరపల్లి గ్రామ పంచాయతీలో సర్వేనెంబర్ 194-8 లో ప్రభుత్వ భూమిలో గత మూడు సంవత్సరాలుగా 200 కుటుంబాలు గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని, వెంటనే ఆ గుడిసెలను పరిశీలించి వారికి ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని కోరారు. ఆర్డిఓ స్పందిస్తూ తప్పనిసరిగా అర్హత కలిగిన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు పట్టా మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డా, చెన్నోల్ల తిరుపాలు,ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు కుళ్లాయప్ప,ఎస్సీ మున్సిపల్ వర్కర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. అజయ్ బాబు,ఎమ్మార్పీఎస్ నాయకులు గుంతకల్లు భీమలింగ,సింగనమల పాండు రంగ,నర్సంపల్లి లింగమయ్య, నాగభూషణం, నరేష్,హరికృష్ణ,ఓబులేసు, రామాంజనేయులు, వెంకటేష్, ఆనందు, రామకృష్ణ, భాష,మహిళా నాయకురాలు విజయలక్ష్మి రాధిక, విజయలక్ష్మి, కృష్ణమ్మ, నాగమ్మ, లక్ష్మీదేవి, రజియా బేగం, సుజాత, తదితరులు పాల్గొన్నారు.



# చేపల పెంపకం దారులకు ప్రభుత్వం అండ : మంత్రి సవిత

**రొద్దం, మేజర్ న్యూస్ :** చేపల పెంపకం దారుల కుటుంబాలకు ఎన్డీఏ ప్రభుత్వం అండగా ఉంటుందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. శనివారం రొద్దం మండలంలోని పెద్ద చెరువు పెద్దకోడపల్లి చెరువులో లక్ష చేప పిల్లలను చెరువులో వదిలారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మృత్యుకార కుటుంబాలు అభివృద్ధి చెందాలన్నదే లక్ష్యంగా కృషి చేస్తున్నారన్నారు. చేపల ఉత్పత్తిదారులకు 40% సబ్సిడీతో చేప పిల్లలను అందిస్తూ బోటులు, వలలు, చేపల పెంపకం దారులకు 50 సంవత్సరాల కె పెన్షన్లు అందిస్తున్నామన్నారు. ఆక్వా జోన్, నాన్నకువ జోన్ అని గత ప్రభుత్వం మోసం చేసిందన్నారు. చేపల ఉత్పత్తి శాతాన్ని పెంచి వారికి పూర్వ వైభోగం తీసుకువచ్చే విధంగా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. అంతేకాకుండా మిర్చి టమాటా రైతులకు ప్రభుత్వ మండగా ఉంటుందని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, ఇరిగేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతు గుర్తింపు కార్డులు ఇచ్చి రైతులను ఆదుకోండి

## జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు పెద్ద ముష్టూర్ వెంకటేష్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెన్నహోబిలం ఆలయ భూములను సాగు చేస్తున్న కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందించి ఆదుకోవాలని జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు పెద్ద ముష్టూరు వెంకటేష్ తెలిపారు. శనివారం కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో నాయకులు వెంకటేష్ పెన్నహోబిలం దేవాలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. వివిధ కారణాలతో పెండింగ్ లో ఉన్న రైతులందరికీ కౌలు రైతు గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. గుర్తింపు కార్డులు లేకుంటే వ్యవసాయ రుణాలు, అన్నదాత సుఖీభవ, రాయితీ ఎరువులు, విత్తనాలు అందే పరిస్థితి లేదని గుర్తు చేశారు. కౌలు రైతు గుర్తింపు కార్డు అందించి రైతులకు అన్ని విధాలా సహకరించాలని నాయకులు పెద్ద ముష్టూర్ వెంకటేష్ సంబంధిత వినతి పత్రాన్ని దేవాలయ కార్యనిర్వాణాధికారి సాకే రమేష్ బాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతులు సి నారాయణస్వామి, బి సుధాకర్, సి ఆదినారాయణ, బి నాగరాజు, ఓబులేసు, మారుతి, రఘు రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యతగా భావించి, తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి క్లాప్ మిత్రులకు ప్రతిరోజు అందించి సహకరించాలని పంచాయతీ కార్యదర్శి వశికేరి మహేష్ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని రాయపల్లి గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శి వశీకేరి మహేష్ చెత్త సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఉదయాన్నే ఇంటింటిని సందర్శించి ప్రజల నుంచి తడి చెత్త, పొడి చెత్తను క్లాప్ మిత్ర ద్వారా సేకరించారు. సేకరించిన తడి, పొడి చెత్తను సంపద సృష్టి కేంద్రానికి తరలించారు. అక్కడ తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా పోగుచేసి, వర్మి కంపోస్ట్ తయారు చేసి, ఎరువును రైతులకు విక్రయించి పంచాయతీకి ఆదాయాన్ని సమకూర్చే దిశగా చర్యలు చేపడుతున్నట్లు పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో క్లాప్ మిత్ర, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## మోస్ట్ వాంటెడ్ గ్యాంగ్ ను పట్టుకున్న సీఐ హేమంత్ కు సీపీఐ అభినందలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ప్రజా సమస్యలపై పోరాటంలో భాగంగా పోలీసులపై విమర్శలు చేయడమే కాదు.. వారు మంచి చేస్తే ప్రశంసలు కూడా అందిస్తామని అన్నారు.. అనంతపురం జిల్లా సిపిఐ నాయకులు. దేశంలో మోస్ట్ వాంటెడ్ గా ఉన్న మధ్యప్రదేశ్ కు చెందిన ధార్ గ్యాంగ్ ను పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన ఇటుకలపల్లి సిఐ హేమంత్ కుమార్ ను సిపిఐ నాయకులు అభినందించారు. ఇటుకలపల్లి పోలీస్ స్టేష్ న్ కు వెళ్లిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున , రాప్తాడు నియోజకవర్గం కార్యదర్శి రామకృష్ణ, అనంతపురం మండల కార్యదర్శి రమేశ్, సహాయ కార్యదర్శి నరేష్ సి ఐ నీ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పోలీస్ శాఖలో చాలామందికి సీఐ హేమంత్ కుమార్ స్ఫూర్తిగా నిలుస్తారనడంలో ఎలాంటి సందేహం లేదని ఈ సందర్భంగా సిపిఐ నాయకులు వ్యాఖ్యానించారు.

## మంద కృష్ణ మాదిగను కలిసిన బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం శిరిశాల రాంబాబు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేసిన పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగని బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం నాయకుడు శిరిశాల రాంబాబు శనివారం స్థానిక సూరజ్ గ్రాండ్ హోటల్లో మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సాదర స్వాగతం పలికారు. దళితుల ఆత్మగౌరవం కోసం రాజ్యాంగ ఫలాల కోసం.. ఉద్యోగ అవకాశాల కోసం మందకృష్ణ మాదిగ చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. ఆయన మార్గంలో పయనించి అణగారిన అట్టడుగు వర్గాల అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని శిరిశాల రాంబాబు పేర్కొన్నారు.

## దళిత మహిళల పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి

### ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డిమాండ్ నేరుమెట్ల ఎల్లన్న



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** కూడేరు మండలం కదరకుంట గ్రామంలోని చెందిన మారెప్ప వారసులు ఆదిలక్ష్మి,సునీత అనే దళిత మహిళల పై, అదే గ్రామానికి చెందిన అగ్ర కులాలు వారు ముక్కుముడిగా దళితులు ప్రజల పైన దాడి చేసారని, తక్షణమే వారి అరెస్ట్ చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని జిల్లా దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. దాడిలో గాయపడి అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న దళిత మహిళలను జిల్లా దళిత సంఘాల నాయకులు పరామర్శించి, అనంతరం జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈ సదర్భంగా నాయకులు మాట్లాడుతూ కడదరకుంట గ్రామంలో సర్వే నెంబర్ 27-1లో 10.ఎకరాలు 99సెంట్లు విస్తీర్ణం గల్లా భూమి ఉందన్నారు. దళితులకు, అగ్రవర్ణాలకుభూ వివాదము నడుస్తున్న సందర్భంలో రెవిన్యూ అధికారులు ఇరు వర్గాలు ఎవరు వెళ్లకూడదని చెప్పినా కూడా అగ్రవర్ణాల వారు వరి నాట్లు వేస్తున్నారు. రెవిన్యూ అధికారుల ఆదేశాలను బేకాతర్ చేస్తూ నిబంధనలు అధికమించి వరి నాట్లు వేశారని, వేయకూడదని దళితులు మా భూమిలో ఎందుకు వేస్తున్నారని అడిగినందుకు మహిళలని కూడా చూడకుండా కులం పేరుతో దూషిస్తూ పోలీసులకు సమక్షంలో రాళ్లు కట్టెలతో విచక్షణ రహితంగా దాడి చేయడం అన్యాయమన్నారు. ఈ సంఘటనకు బాధ్యులైన వారిపై పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిట్ కేసు నమోదు చేయాలని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మార్టరింగ్ కమిటీ సభ్యులు నిర్మెట్ల ఎల్లన్న, సీనియర్ దళిత నాయకులు కే పి నారాయణస్వామి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిన్న పెద్దన్న,ఎంఎస్ఎఫ్ నగేష్, బండారు చంద్ర,పకీరప్ప, బాసాని శీన ,శాంత కుమార్, ఓబుల్ రాజు, పకీరప్ప, రామచంద్ర, శివ తదితరులు పాల్గొన్నారు.

### విశ్వవిద్యాలయాలకు శాపంగా

## మారిన ఉమ్మడి పీజీ ప్రవేశ పరీక్షలు రద్దు చేయాలి..

### ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు మోకాళ్ళ మీద నిరసన




**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఉన్నత విద్యా మండలి నిర్వహిస్తున్న ఉమ్మడి ప్రవేశ పరీక్షల్లో భాగమైన పీజీ, పీహెచ్డీ ఉమ్మడి ప్రవేశ పరీక్షలను రద్దు చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు శనివారం నిరసన తెలిపారు.

కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుళ్లాయి స్వామి, ఏఐఎస్ఏ అనంతపురం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రొద్దం శివకుమార్, ఏ ఐ యస్ బి జిల్లా కార్యదర్శి పృధ్వి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థి సమైక్య రాష్ట్ర కార్యదర్శి సురేష్ యాదవ్, పిడిఎస్యు జిల్లా కోశాధికారి బండారు శంకర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న అన్ని విశ్వవిద్యాలయాలకు డిగ్రీ కళాశాలలకు నిర్వహిస్తున్న ఉమ్మడి ప్రవేశ పరీక్షల ద్వారా అనేక విశ్వవిద్యాలయాల్లో ముఖ్యంగా విద్యార్థులు లేక విభాగాలను రద్దు చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉమ్మడి ప్రవేశ పరీక్షలను రద్దు చేయకపోతే రానున్న రోజుల్లో యూనివర్సిటీలను కూడా మూసివేసే స్థాయికి వస్తున్నాయి, కాబట్టి ప్రభుత్వం ఉమ్మడి ప్రవేశ పరీక్షలను రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చినప్పటి నుండి దేశంలో ఉన్న అనేక విశ్వవిద్యాలయాలు పూర్తిగా నిర్వీర్యం చేసే విధంగా విధానాలను తీసుకొచ్చి ముఖ్యంగా నూతన జాతీయ విద్య విధానం వలన యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తికి విఘాతం కలిగే విధంగా ఉంది అందులో భాగంగానే ఉమ్మడి ప్రవేశ పరీక్షలను నిర్వహించి యూనివర్సిటీలకి పూర్తి స్వేచ్ఛ లేకుండా చేయడం జరిగింది. ప్రస్తుతం ప్రభుత్వాలు పూర్తిగా ఓట్ల రాజకీయం చేస్తూ ఉన్నత విద్యను గాలికి వదిలేసి విశ్వవిద్యాలయాల్లో పదవుల కోసమే విశ్వవిద్యాలయంలో రాజకీయాలు చేసుకుంటూ ముఖ్యంగా అక్కడ ఉన్నటువంటి సిబ్బంది వివిధ పార్టీలతో కలిసి నడిచి విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని నీరు కార్చి రాజకీయ గుప్పిట్లో విశ్వవిద్యాలయాలను పెట్టడం జరుగుతుంది విశ్వవిద్యాలయ అధికారులు విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాల గురించి తప్ప అన్ని విషయాలను పట్టించుకోని విద్యార్థులు చేరిన చేరకపోయినా మాకు ఏమి సంబంధం లేదంటూ ఉండడం జరుగుతుంది. ముఖ్యంగా విశ్వవిద్యాలయాలు స్వయంగా ప్రవేశ పరీక్షలు నిర్వహించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టకపోతే రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమానికి శ్రీకారం చుడతామంటూ హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు వేమన, ఏఐఎస్ఎఫ్ నాయకులు నగర అధ్యక్ష కార్యదర్శులు మంజునాథ్ ఉమా మహేష్ నగర నాయకులు నాని సాయి సమీర్ మంజు వంశీ ఏఐఎస్ఏ నాయకులు అనిల్ ,చరణ్ తదితరులు పాల్గొన్నారు.

### గవి మఠం బ్రహ్మోత్సవాల నిర్వహణకు...

## పటిష్ట చర్యలు తీసుకోవాలి

### వీరశైవ సంఘం గవి మఠం సహాయ కమిషనర్ కె రాణి కి వినతి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠ స్థిత శ్రీ శ్రీ శ్రీ చంద్రమౌళేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల నిర్వహణకు పటిష్ట చర్యలు తీసుకొని, అన్ని శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామ పెద్దలను సమన్వయం చేసుకొని రథోత్సవం సజావుగా జరిగేందుకు తమ వంతు కృషి చేయాలని వీర శైవ సంఘం అధ్యక్ష కార్యదర్శులు పాటిల్ నాగన్న గౌడ్, పంచాయతీ గౌరవ సభ్యులు పాటిల్ నిరంజన్ గౌడ్ గవి మఠం సహాయ కమిషనర్ కె. రాణిని కోరారు. శనివారం సంబంధిత వినతి పత్రాన్ని వీరశైవ సంఘం ప్రతినిధులతో కలిసి వారు గవి మఠం సహాయ కమిషనర్ కే రాణి కి అందజేశారు. ఈ సందర్భంగా వీరశైవ సంఘం ప్రతినిధులు పాటిల్ నాగన్న గౌడ్, పాటిల్ నిరంజన్ గౌడ్ మాట్లాడుతూ వీరశైవ ఆగమ శాస్త్రం అనుసరించి బ్రహ్మోత్సవాల్లో ప్రతి అంశంలోనూ వీర శైవులకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. బ్రహ్మోత్సవాలు సజావుగా జరిపేందుకు ముందస్తు కార్యాచరణలో భాగంగా అన్ని శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, గ్రామ పెద్దలను సమన్వ యం చేసుకొని సమీ క్ష సమావేశం ఏర్పా టు చేయాలని తెలి పారు. బ్రహ్మోత్స వాలకు జిల్లా నలమూలల నుంచి తరలివచ్చే వేలాది మంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల మౌలిక వస తులు కల్పించాలని చెప్పారు. భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య శిబిరాలు ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని గుర్తు చేశారు. ముఖ్యంగా పోలీస్, గ్రామపంచాయతీ, విద్యుత్తు, అగ్నిమాపక శాఖలను సమ న్వయం చేసుకోవాలని తెలిపారు. భక్తాదులకు ఇలాంటి లోటుపాట్లు కలగ కుండా గవి మఠం బ్రహ్మోత్సవాలు దిగ్విజయంగా నిర్వహించడమే లక్ష్యంగా ముందుకు సాగాలని వీరశైవ సంఘం ప్రతినిధులు విన్నవించారు. ఈ కార్యక్ర మంలో వీరశైవ సంఘం ప్రతినిధులు ఆర్డిటి మల్లికార్జున, దేశాయి గంగాధర్, సంఘం సహాయ కార్యదర్శి చీకుల గురికి బొజ్జప్ప, కోశాధికారి దేశాయ్ వీరేష్, మోపిడి చంద్రశేఖర్, వెలిగొండ ఎర్రి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ దేవాలయం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ, భక్తిశ్రద్ధలతో, వేడుకగా నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వహణాధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే శ్రీ లక్ష్మీనరసింహస్వామి మూలమూర్తికి విశిష్ట పూజలు నిర్వహించారు. స్వామివారికి పంచామృతా భిషేకం, సుగంధ పుష్పాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపా రు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి, వారికి తీర్థప్రసాదా లను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మీనరసింహస్వామి ఉత్సవమూర్తులకు పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి పల్లకిలో కొలువు దీర్చారు. తదుపరి సతీ సమేత శ్రీవారికి ప్రత్యేక పూజలు జరిపి, ఉత్సవమూర్తుల ను భాజా భజంత్రీల నడుమ ఆలయ ము చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. తదనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రాకారోత్సవం నిర్వహించి, భక్తుల దర్శనార్థం ఉత్సవమూర్తులను ఆలయ ముఖమంటపములో కొలువు దీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్తజనానికి అన్నదాన సంతర్పణ కావించారు. ఈ కార్యక్ర మంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది దీపక్, మారుతి ప్రసాద్, లీలావతి, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర సమస్త భక్తులు పాల్గొన్నారు.

## విద్యార్థినులకు ఆత్మరక్షణపై అవగాహన



**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణ సమీపంలోని అనంతపురం రోడ్డులో ఉన్న బ్లూ మూన్ ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు శనివారం విద్యార్థినులకు ఆత్మరక్షణ విద్య పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా చైర్మన్ మంచి శివశంకర్ హాజరై అవగాహన కల్పిం చారు. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సంఘటనలు, అత్యాచారాల నుంచి తమను తాము ఎలా రక్షించుకోవాలో విద్యార్థులకు చైర్మన్ వివరించారు. ఈ సందర్భంగా నే మహిళల కు, బాలికలకు ప్రభుత్వాలు కల్పించిన చట్టాల గురించి ఆయన వివరించారు. మీపై ఎవరైనా దాడులకు పాల్పడితే వెంటనే 100 కి ఫోన్ చేయాలని సూచించారు. కొత్త వ్యక్తులు పరిచయాలు నమ్మవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవరెడ్డి, సురేందర్ రెడ్డి ,కరాటే మాస్టర్ శిక్షావలి, పి ఈ టి రామాంజులు విద్యార్థినులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన

# తీసుకురావడమే లక్ష్యం : ఎస్పీ

**- ప్రజల్లో అవగాహన తేవడానికి ఆటోలకు పోస్టర్లు అతికింపు... ఈ ఆటోల ర్యాలీని ప్రారంభించిన ఎస్పీ పి.జగదీష్**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు అధికంగా చోటు చేసుకుంటున్న తరుణంలో జిల్లా ప్రజలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకోకుండా అవగాహన తీసుకురావడమే మా లక్ష్యమని జిల్లా ఎస్పీ పి.జగదీష్ స్పష్టం చేశారు. "సైబర్ సురక్ష" (మన భద్రత- మన బాధ్యత) కార్యక్రమంలో భాగంగా పోస్టర్లు అతికించిన ఆటోల ర్యాలీని ఆయన శనివారం స్థానిక ఆర్ట్స్ కళాశాల ముందున్న మైదానంలో పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. 200 పైగా ఆటోలు పాల్గొన్న ఈ ర్యాలీ నగరంలోని ప్రధాన రహదారులపై కొనసాగింది. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడారు. గత 10 రోజుల నుండీ సైబర్ సేఫ్ అనంతపురము కోసం "సైబర్ సురక్ష ( మన భద్రత- మన బాధ్యత)" కార్యక్రమాన్ని జిల్లాలో చేపట్టామన్నారు. నిరక్షరాస్యుల నుండీ ఉన్నత చదువులు చదివిన వారి వరకు సైబర్ నేరాల పట్ల అవగాహన చేయడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యమన్నారు. ఈ కార్యక్రమం ఆరంభం రోజు నుండీ 3 డిజిటల్ వాహనాలను రంగంలోకి దింపి సైబర్ నేరాలు నిరోధించడానికి తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై విద్యార్థులు, ఉద్యోగులు... ఇలా అన్ని వర్గాల ప్రజల్లో చైతన్యం తెస్తున్నామన్నారు. దీని వల్ల జిల్లాలో 90 వేల మంది ప్రజలకు చేరువయ్యామన్నారు. అంతేకాకుండా... జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిధుల్లో టాంటాం ఆటోలను తిప్పి ఆడియో ద్వారా అవగాహన చేస్తున్నామని... ఇప్పటి వరకు 450 గ్రామాలు కవర్ చేయడం జరిగిందన్నారు. హోర్డింగులు, కేబుల్ ప్రసారాలు ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు.






**అనంతపురంలో 40 హోర్డింగులు ఏర్పాటు...**

పోలీస్ కాంప్లెక్స్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆర్టీసీ బస్టాండు, ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల, శ్రీకంఠం కూడళి, జెఎన్టీయు ఫస్ట్ స్టేజ్ , జెఎన్టీయు లోపల, జెఎన్టీయు అడ్మిన్ బిల్డింగ్, పాతవూరు ఫ్లవర్ మార్కెట్, ఆర్టీఓ ఆఫీస్, శారదానగర్ మిల్క్ డైరీ, రాప్తాడు జంక్షన్, ముసలమ్మకట్ట, తెలుగు తల్లి విగ్రహం కూడళి... ఇలా నగరంలోని 40 ప్రదేశాలలో హోర్డింగ్ లు ఏర్పాటు చేసి సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, దీనికోసం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో సూచిస్తూ హోర్డింగులు నెలకొల్పారు.




**ట్రాఫిక్ పోలీస్ అంబ్రెల్లాస్ కు స్టిక్కర్లు అతికించి అవగాహన..**

అనంతపురం నగరంలో నిత్యం జన సమ్మర్దం కల్గిన కూడళ్లలో ఉంటున్న ట్రాఫిక్ పోలీస్ అంబ్రెల్లాస్ కు సైబర్ మోసాలపై అవగాహన చేస్తూ తయారు చేయించిన స్టిక్కర్లు అతికించి ప్రజల్ని అప్రమత్తం చేయడానికి నడుం బిగించారు. అనంతపురంలోని క్లాక్ టవర్ ఆపోజిట్, సప్తగిరి సర్కిల్ , నందిని హోటల్ ఆపోజిట్, ఆఫీసర్స్ క్లబ్ ఆపోజిట్, జడ్పీ ఆఫీస్, తెలుగు తల్లి కూడళి, విద్యుత్ నగర్ సర్కిల్, కలెక్టర్ ఆఫీస్, పాతవూరు ఫ్రూట్స్ మార్కెట్, ఎన్టీఆర్ మార్గ్, గుత్తి రోడ్డు, ఎన్టీఆర్ సర్కిల్, రాంనగర్ బ్రిడ్జి, రుద్రంపేట, బళ్లారి బైపాస్, కళ్యాణదుర్గం బైపాస్, ఆర్ట్స్ కళాశాల, సూర్యనగర్ సర్కిల్, శ్రీకంఠం సర్కిల్, తదితర ప్రాంతాలలో పోలీసులు సదరు స్టిక్కర్లు అతికించారు.

**కేబుల్ ప్రసారాలలో ఎస్పీ వీడియో ద్వారా సందేశం..**

జిల్లాలో గత కొన్ని సంవత్సరాల నుండి సాధారణ దొంగతనాల కంటే సైబర్ నేరాలు అధికంగా చోటు చేసుకుంటున్నాయి. సైబర్ నేరగాళ్లు కొత్త కొత్త నేరమయ పద్ధతుల్లో ప్రజలను మోసగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజల్ని అప్రమత్తం చేసేందుకు అనంతపురం జిల్లా పోలీసు కొన్ని సలహాలు సూచనలు చేస్తున్నారు. ప్రజలందరూ కూడా దీన్ని పాటించి ఆఫ్లైన్లో ఎలా అయితే జాగ్రత్తగా ఉంటామో ఆన్లైన్లో కూడా అంతకంటే అధికంగా జాగ్రత్తలు తీసుకోవాలి. డిజిటల్ అరెస్టుకు సంబంధించి పోలీస్ అధికారులు లేదా ఇతర ఏ డిపార్ట్మెంట్ అధికారులు అయినా గాని వీడియో కాల్ ద్వారా వాట్సాప్ కావచ్చు స్కైప్ కావచ్చు వివిధ వీడియో కాల్స్ మాధ్యమాలు ఉండొచ్చు సైబర్ డిజిటల్ అరెస్ట్ చేస్తున్నామని బెదిరించినప్పుడు భయపడాల్సిన అవసరం లేదు. దగ్గరున్న పోలీస్ స్టేషన్లో సంప్రదించండి. డిజిటల్ అరెస్ట్ అనేది ఏ చట్టంలో కూడా లేదని తెలుసుకోవాలి. స్టాక్ మార్కెట్లో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయి మా యాప్ ద్వారా ఇన్వెస్ట్మెంట్ చేసినట్లయితే మాకు ముందే ఏ స్టాక్ లో ఎంత ఎక్కువ రిటర్న్ వస్తాయని మాకు ముందే తెలుస్తుందని చెప్పి సామాజిక మాధ్యమాల ద్వారా వల వేసే దానికి ప్లాన్ వేస్తారు. వర్క్ ఫ్రం హోం లేదా పార్ట్ టైం జాబ్ ద్వారా వచ్చే ప్రకటనలను నమ్మవద్దండి. మీరు సైబర్ మోసగాళ్ళ బారిన పడ్డార వెంటనే మౌనం వీడి సైబర్ క్రైమ్ లిటోల్ ఫ్రీ నెంబర్ 1930 కు సైబర్ క్రైమ్ పోర్టల్ www.cybercrime.gov.in ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ వీడియోలో విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు, సి.ఐ లు షేక్ జాకీర్, కనుమూరి సాయినాథ్, శ్రీకాంత్ యాదవ్, రఘుప్రసాద్, విద్యార్థులు, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.



## వివాహానికి ఆర్థిక సాయం

తలుపుల ,మేజర్ న్యూస్ :మండలంలోని పెద్దన్న వారిపల్లి పంచాయతీ ఎం వడ్డిపల్లి గ్రామానికి చెందిన టిడిపి కార్య కర్త రాజు కుమార్తె వివాహానికి రూ.5 వేలు ఆర్థిక సాయాన్ని మండల కన్వీనర్ మెడ శంకర్ అంద జేశారు. ఈ మేరకు ఆ మొత్తాన్ని పెళ్లి కుమార్తె తండ్రి కి టిడిపి నాయకులు మల్లేష్ నాయుడు, మేడా రామాంజులు, వెంకటయ్య, అమర్నాథులు అందజేశారు.



## వివాహా కార్యక్రమంనకు హాజరైన ఆకుల బాబు

నార్పల,మేజర్ న్యూస్ : ధర్మవరం పట్టణంలోని వకీలు పెద్దయ్య కురుబ కల్యాణ మండపంలో జరిగిన నార్పల గ్రామానికి చెందిన శ్రీకాంత్ వెడ్స్ హేమలతల వివాహానికి నార్పల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ బాబు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అనంతరం నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## సైన్స్‌పై అవగాహన పెంచుకోవాలి

ధర్మవరం మేజర్ న్యూస్: ప్రస్తుతం నిత్యజీవితంలో సైన్స్ మమేకమై ఉం దని విద్యార్థులు సైన్స్ పై అవగాహన కల్గిఉండాలని అనంతపురం ఆర్ట్స్ కళాశాల జూవాలజీ అధ్యాపకులు రాజశేఖర్ పేర్కొన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలం లోని నాగలూరు వద్దగల రూపారాజా పీసీఎం ఆర్ పాఠశాలలో శనివారం సైన్స్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన బిమాట్లాడుతూ... ప్రస్తుతం సైన్స్ పలు రంగాల్లో వేగంగా మార్పులు చోటు చేసుకుం టున్నాయని వాటిని ఎప్పటికప్పుడు అందిపుచ్చుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలుపలువురిని ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రూపారాజాక్రిష్ణ, జగదీశ్, కరస్పాండెంట్ నాగమోహన్రెడ్డి, ప్రిన్సిపల్ నరేశ్ కుమార్రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నాటి అవకతవకలు.. నేడు వెంటాడుతున్నాయి

## - తహసీల్దార్ ఎదుట డీలర్ల గోడు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : గత వైకాపాలనలో ప్రభుత్వం సబ్సిడీ ధరలపై చౌక దుకాణాల ద్వారా అందించే నిత్యవసర సరుకుల పంపిణీలో చౌక ధాన్యపు డిపో డీలర్ల నిర్వహణ కారణంగా తాము సుమారు 40 మంది డీలర్లు శని వారం తహసీల్దార్ నారాయణస్వామి ఎదుట గోడు వెళ్లబోసుకున్నారు. ప్రతి చౌక దుకాణానికి ప్రభుత్వం సరఫరా చేసి నిత్యవసర సరుకులు పంపిణీ లో గతంలో చౌక దుకాణాల నిర్వాహకులు పలుకు పాల్పడడంతో బఫర్ ఎక్కువగా చూపడం జరిగిందని, వాటిని సరి చేయకపోవడంతో ప్రస్తుతం చౌక దుకాణా లకు తక్కువ స్థాయిలో నిత్యవసర సరుకులు వస్తున్నాయని, తద్వారా రేషన్ కార్డు దారులకు వాటిని సరఫరా చేయలేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. గతంలో చౌక దుకాణాలపై ఉన్న లబ్ధిదారులను తొలగించి కార్డుదారుల సంఖ్య ఆధారంగా బియ్యం సరఫరా చేయాలని వారు కోరారు. అలాగే స్థానిక స్టాక్ పాయింట్ నుండి చౌక దుకాణాలకు సరఫరా చేసి బస్తాల తూకం సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తమ దృష్టికి తెచ్చిన సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని ప్రతి చౌక దుకాణానికి సక్రమంగా సరైన తూకాలతో నిత్యవసర సరుకులు పంపిణీ చేసేలా చర్యలు చేపడతామని, చౌక దుకాణం లో నెలకొన్న బఫర్ విషయాన్ని ఉన్నతాధికార దృష్టి తీసుకుని వెళ్తామని తహసీల్దార్ నారాయణ స్వామి తెలిపారు.

# పులమతి పాఠశాలలో ప్రపంచ ఆలంచనా దినోత్సవం




లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి :మండల పరిధిలోని పులిమతి ఉన్న ప్రభుత్వ పాఠశాలలో స్కౌట్ ఉద్యమ పితామహుడు బైడెన్ పావల్ జన్మదినం సందర్భంగా పులమతి పి.యం. (శ్రీ.) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ ఆహాగివనా ప్రధానోపాధ్యాయులు జి, వి, సుబ్బారావు అధ్యక్షతన శనివారం నిర్వహించుకోవడం జరిగింది. ప్రపంచం లోని యువతను ప్రేరేపించి వారి చైతన్యం తీసుకు రావడానికి నిర్వహించు కొంటూన్నా మని ప్రధానోపాధ్యాయులు తెలిపారు . పర్యావరణం, విద్య, లింగ సమానత్వం లాంటి సామాజిక సమస్యలపై పిల్లలకు అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా ర్థులు, విద్యార్థినీలు ఉపాధ్యాయురాలు , ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్లన్నారు.

# ఎరువుల దుకాణాల్లో తనిఖీలు



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలు, మన గ్రోమోర్ ను శనివారం ఇంటర్నల్ స్కోడ్ , మండల వ్యవసాయ అధికారి విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. కోరమండల్ ఇంటర్నల్ లిమిటెడ్ కు చెందిన వివిధ రకాల ఎరువులు సంచులను తూకం వేయగా కొన్ని బస్తాల్లో కేజీ ,500 గ్రాములు ఎరువులు తక్కువగా ఉండటాన్ని అధికారులు గుర్తించారు. 376 బస్తాలు ,రూ. 2,16,200 విలువచేసే ఎరువులు సీజ్ చేయడం జరిగింది. వీటిపై 21 (సి) ప్రకారం చట్టరీత్యా చూసి చేసినట్లు అధికారులు తెలిపారు. మండలంలోని ఎరువుల దుకాణాల యజమానులు తప్పకుండా రైతులకు ఎంఆర్పి ధరలకే విక్రయించాలని, అదేవిధంగా రైతులు తప్పకుండా ఎరువుల దుకాణాల యజమానులు వద్ద బిల్లులు పొందాలని పేర్కొన్నారు. కాలం చెల్లిన ఎరువులు, పురుగు మందులు విక్రయించరాదని దుకాణదారులకు అధికారులు ఆదేశించారు. ఈ తనిఖీల్లో ధర్మవరం ఏ డి ఏ కృష్ణయ్య, ధర్మవరం ఏవో ముస్తఫా, మండల వ్యవసాయ అధికారి శంకర్ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

# 24న పీఎం కిసాన్ మొత్తం రైతు ఖాతాలో జమ



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : ఈనెల 24న కేంద్ర ప్రభుత్వం పిఎం కిసాన్ సమ్మాన్ నిధి యువజన పథకం ద్వారా రైతు ఖాతాలలో 19వ విడతగా 2000 చొప్పున జమ కానున్నట్లు బిజెపి సత్య జిల్లా సమాచార చట్ట హక్కు జిల్లా కన్వీనర్ జయరాం తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వ్యవసాయం చేసే రైతులకు ఆర్థికంగా కృంగిపోకుండా పెట్టుబడి సాయంగా ఏడాదికి 6000 చొప్పున మూడు విడతలుగా జమ చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 18 విడుతలుగా రైతుల ఖాతాల్లో నగదు ను చేయడం జరిగిందని, 19 విడత ఈనెల 24న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వేయడం జరుగుతోందని తెలియ జేశారు. పార్టీలు కచ్చితంగా జమ చేయడం జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా రైతు అభివృద్ధికి బిజెపి ప్రభుత్వం కృషి చేస్తుందని రైతుల తరపున ప్రధానమంత్రి మోడీకి కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్న ట్లు పేర్కొన్నారు.

## లక్షల కోట్ల అప్పులు చేస్తున్నా..

# విద్యాభివృద్ధికి నిధులు కేటాయింపు శూన్యం

## - వైఎస్ఆర్సిపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్**: కూటమి ప్రభుత్వ ఎనిమిది నెలల పాలనలో లక్షల కోట్లు అప్పులు చేస్తున్న... విద్యాభివృద్ధికి నిధులు కేటాయింపు మాత్రం శూన్యమని వైఎస్ఆర్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ విమర్శించారు. శనివారం వైఎస్ఆర్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఎనిమిది నెలలు కాలంలోనే దాదాపు లక్ష కోట్ల రూపాయలు అప్పు చేసిన ఘనత సీఎం చంద్రబాబు నాయుడుకి దక్కుతుందన్నారు. గత ప్రభుత్వం ప్రజల ఖాతాల్లోకి డబ్బులు జమ చేస్తే కూటమి ప్రభుత్వం వారి నాయకుల జేబులు నింపుతుందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత విద్యా వ్యవస్థ పూర్తిగా నాశనం అయిందని మండి పడ్డారు. మంత్రి నారా లోకేష్ సంస్కరణల పేరుతో విద్యా రంగాన్ని సర్వ నాశనం చేస్తున్నాడని తెలిపారు. కార్పొరేట్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నాడన్నారు. ప్రభుత్వం లక్ష కోట్లు అప్పు చేస్తే విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఎందుకు చెల్లించలేదని ప్రశ్నించారు. ఒకేషనల్ ట్రైనింగ్ టీచర్లకు సంబంధించి జీతాలు కూడా సమయానికి ఇవ్వకుండా వారి ఉద్యోగాల భద్రతను కూడా గాలిలో దీపంగా మార్చిన ఘనత మంత్రి నారా లోకేష్ కి దక్కుతుందన్నారు. సాధించలేదని స్పష్టం చేసారు.సంపద సృష్టిస్తానన్న చంద్రబాబు అప్పుల కోసం వెంబలాడుతున్నాడని విజన్ అంటూ కొత్త కథలు చొప్తున్నారు అని విద్యార్థులకి లక్ష కోట్ల అప్పులో న్యాయం శున్యం అని కూటమి ప్రభుత్వం పై మండిపడ్డారు. వైయస్సార్ విద్యార్థి విభాగం నగర అధ్యక్షుడు కైలాష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి మరియు విద్యాశాఖ మంత్రి అంకెల గారడి (గ్రాఫిక్స్, డిజైన్లు (గ్రాఫిక్స్ లెక్కలు చెప్తున్నారన్నారు. లక్ష కోట్ల అప్పులో నాడు-నేడు అభివృద్ధి ఎక్కడ ఉందని,తల్లికి వందనం ఎక్కడ ఉందని,ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఎక్కడని ప్రశ్నించారు. అప్పుడు శ్రీలంక అన్న నేతలు ఇప్పుడు మాట్లాడరేం అని వైద్య రంగానికి సంబంధించి ఆరోగ్య శ్రీ పథకాన్ని ఖూనీ చేసిన ఘనత ఎవరిదని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీలు గాలికి వదిలేసారని తెలిపారు. విద్యాభివృద్ధి కోసం పాటుపడాలని కూటమి ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్లెల పవన్,నిశాంత్ రెడ్డి,బాబా,శేఖర్,నాని,వంశీ, చెన్నకేశవ,రాహుల్ రెడ్డి, వెంకట్, సాయి, ఇమ్రాన్, మోహన్, రమేష్, వీరా, రమణ తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక అభివృద్ధిలో వినూత్న ఆలోచనలతో ముందుకు వెళ్లాలి

## - ఎస్వీ డిగ్రీ కళాశాలలో ఒక రోజు జాతీయ కాన్ఫరెన్స్




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని ఎస్వీ డిగ్రీ,పిజి కళాశాలలో శనివారం ఒక రోజు జాతీయ కాన్ఫరెన్స్ "బేసిక్ అప్లికేషన్స్ అఫ్ ఫిజిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ (2025 )" ను ఫిజిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగాలు సంయుక్తంగా నిర్వహించారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి మాట్లాడుతూ ఈరోజుల్లో సాంకేతిక పరంగా ప్రతిఒక్కరు అభివృద్ధి చెందాలని వినూత్న ఆలోచనలతో ముందుకెళ్లాలని తెలియజేసారు. ముఖ్య అతిధులుగా హాజరైన కీనోట్ స్పీకర్స్ ప్రో.పి.అబ్దుల్ అజీమ్ డిపార్ట్మెంట్ అఫ్ ఫిజిక్స్ ఎన్ .ఐ.టి వరంగల్, మాట్లాడుతూ లేజర్ వైద్య రంగంలో విస్తృతంగా ఉపయోగించబడుతుందన్నారు. లేజర్ టెక్నాలజీ అనేది కాంతిని అధిక శక్తితో నిర్దిష్ట దిశలో కేంద్రీకరించడం ద్వారా వివిధ వైద్య చికిత్సలలో ఉపయోగపడుతుందన్నారు . ఈ టెక్నాలజీ గురించి కొన్ని ముఖ్యమైన అంశాలలో ఓపెన్ సర్జరీ,ఆక్యులర్ సర్జరీ,స్టోన్ రిమూవల్,క్యాన్సర్ చికిత్స దంత చికిత్స మొదలైన వాటి గురించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డా.ఎస్.కరుణ సాగర్ శాస్త్రవేత్త - సి,మినిస్ట్రీ అఫ్ ఎర్త్ సైన్స్ ఐ.ఎం.డి.అమరావతి. మాట్లాడుతూ భారతదేశంలో వివిధ ప్రకృతి విపత్తులు చోటుచేసుకుంటున్నా యన్నారు . ప్రకృతి ప్రమాదాలు ప్రజల జీవితం, ఆర్థిక వ్యవస్థ, మరియు పర్యావరణంపై తీవ్రమైన ప్రభావాన్నిచుపిస్తాయని ఇందులో కొన్ని ముఖ్యమైన ప్రకృతి విపత్తుల లో పర్యావరణ మార్పు, భూకంపాలు, పునరావృత వర్షాలు,కాలమూలకాలు,పర్యావరణ కాలుష్యాలు ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ప్రో.కే. రామగోపాల్ డీన్, కాలేజీ డెవలప్మెంట్ కౌన్సిల్ఎస్కెయూ మాట్లాడుతూ ఈ రోజుల్లో విజ్ఞానం , సాంకేతికత అనేది అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగ అన్నారు. ఇది మన జీవితాలను మార్చి, వివిధ రంగాల్లో ప్రగతి సాధించడానికి సహకరించిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి పివికెకె ఐటి,ఎస్కెయూ కాలేజీ అఫ్ ఐటి ,జేఎన్టీయూ ,ఆర్ట్స్ కళాశాల ,యస్ఆర్ఐటి,నలంద మొదలైన కళాశాలలనుండి నూట డెబ్బై మంది విద్యార్థిని విద్యార్థులు నమోదు చేసుకోగా డెబ్బై మంది విద్యార్ధుల అబ్స్ట్రాక్ట్ లు అందాయి. ఈ కార్యక్రమంలో డా.యల్. శివశంకర్ రెడ్డి డిపార్ట్మెంట్ అఫ్ ఫిజిక్స్ ఎస్కెయూ ,కన్వినర్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్,ఏవో.శ్రీనాథ్, కోఆర్డినేటర్ డా.ఎస్.పవన్ కుమారి,ఆర్గనైజింగ్ సెక్రటరీ సి.చంద్రశేఖర్ రెడ్డి,ఆర్గనైజింగ్ కమిటీ మెంబెర్స్ ఎం.బి .జూలియస్ ఇస్సాక్ రాజ్,ఎస్.పురుషోత్తం,ఐ ఐ సి మెంబెర్స్ వివిధ కళాశాల అధ్యాపకులు,అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తాగునీటి బోరుకు అమర్చిన స్టార్టర్ చోరీ



అగళి మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఇనగలూరు పంచాయతీ ఐ తోనసనపల్లి గ్రామంలోని వడ్డెర హట్టి దగ్గర పంచాయతీ వాటర్ స్కీం బోరుకు అమర్చిన స్టార్టర్ ను గుర్తు తెలియని దుండగులు చోరీ చేసుకుని ఎత్తుకెళ్లారని సర్పంచ్ మంజమ నటరాజ్ మరియు పంచాయతీ సెక్రెటరీ రంగనాథ్ పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలా స్టార్టను దొంగలు ఎత్తుకెళ్లడం ఇది రెండోసారి అని తాజాగా రూ.12 వేల రూపాయలు పెట్టి కొనుగోలు చేసి నూతన స్టార్టర్ ను బోరుకు అమర్చినట్లు తెలిపారు. ప్రస్తుతం వేసవికాలం కావడంతో గ్రామ ప్రజలు తాగునీటి కోసం నానా అవస్థలు పడుతున్నారని మళ్లీ మళ్ళీ దొంగలు ఇలా స్టార్టర్ ను దొంగిలించుకొని పోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తుందని అన్నారు. మండలంలో ఈ మధ్యకాలంలో స్టార్టరు, మోటర్లు, కేబుల్ వైర్లు ఎక్కువగా దొంగలు కట్ చేసి ఎత్తుకెళ్లిపోతున్నారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. సర్పంచ్ సెక్రటరీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ఎస్ఐ వీరేష్ దర్యాప్తు చేస్తున్నారు. మండలంలో స్టార్టర్ల దొంగలపై ప్రత్యేక నిఘా ఉంచి త్వరలో వారిని పట్టుకుని జైలుకు పంపిస్తామని ఎస్సై వీరేష్ తెలిపారు.



## రేషన్ లబ్ధిదారుల పట్ల బాధ్యతగా వ్యవహరించండి

### – ఫిర్యాదులు వస్తే చర్యలు తప్పవు

లేపాక్షి, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో శనివారం పౌర సరఫరాల అధికారి మోహన్ నాయక్ ఆధ్వర్యంలో డీలర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ప్రతినెల పంపిణీ చేసే పేదల బియ్యాన్ని అందజేయడంలో బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఎండియు ఆపరేటర్లను అనుసంధానం చేసుకుని పనిచేయాలన్నారు. ప్రతి రేషన్ దుకాణం వద్ద ధరల పట్టిక ఉండడంతో పాటు ప్రభుత్వం ఆదేశించిన అన్ని రోజులు కూడా డీలర్ అందుబాటులో ఉంచాలన్నారు. సామాన్యుల నుండి ఎలాంటి ఫిర్యాదు అందిన తక్షణమే వారిపై చర్యలు తీసుకోవడానికి వెనకాడనని బాధ్యత బియ్యం పంపిణీ జరగాలన్నారు. కార్యక్రమంలో డీలర్లు పాల్గొన్నారు.

## మండల బీజేపీ నూతన కమిటీ ఎన్నిక

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: మండల భారతీయ జనతా పార్టీ నూతన కమిటీ ని ఎన్నుకోవడం జరిగింది. బీజేపీ మండల అధ్యక్షులు ఇడగొట్టు వీరాంజనేయులు ఆధ్వర్యంలో మండల కమిటీని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శులు బూదిలి సుదర్శన్, మేకల శ్రీనివాసులు, కిసాన్ మోర్చా ఆర్గా నిక్ రాష్ట్ర కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి హాజర య్యారు. మండల నూతన కమిటి ఉపాధ్యక్షులుగా ఓబుళరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిగా కుంచపు సురేష్, ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సురేష్ మాట్లాడుతూ నాపై నమ్మకముంచి, తనను నియమించడంపై జిల్లా నాయకులకు, మండల అధ్యక్షులు వీరాంజనేయులుకు, సీనియర్ నాయకులు రంగారెడ్డి, అశ్వర్థప్ప కు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. బీజేపీ పార్టీ బలోపేతనికి కృషి చేస్తూ, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ కార్యకర్తల సమస్యలపై పోరాడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సున్నం పల్లి రంగారెడ్డి, కార్యవర్గ సభ్యులు అశ్వర్థప్ప,అమడగూరు మండల అధ్యక్షుడు వేమ నారాయణ, నల్లమాడ అధ్యక్షుడు ఆంజనేయులు, మాజీ మండల అధ్యక్షుడు సీనియర్ నాయకులు మురళి, కిష్టప్ప, రమణయ్య,ఓబులేసు, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## డీఆర్వోపై చర్యలు తీసుకోవాలని ధర్నా..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఎస్సీ ఏక సభ్య కమిషన్ సమావేశంలో ఆన్ లైన్ రమ్మీ ఆడిన డీఆర్వో పై చర్యలు తీసుకోవాలని సోమవారం జిల్లా కలెక్టర్ ముందు ధర్నా చేపడుతున్నట్లు ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి తెలిపారు. శనివారం నగర డీఎస్పీ శ్రీనివాసరావును తన కార్యాలయంలో కలిసి ధర్నా కార్యక్రమానికి అనుమతి ఇవ్వాలని కోరారు. ఇందుకు డీఎస్పీ సానుకూలంగా స్పందిస్తూ శాంతి భద్రతలకు ఆటంకం కలిగించకుండా శాంతియుతంగా ధర్నా చేసుకోవచ్చని హామీ ఇచ్చారని తెలిపారు. 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ అంశంపై సుదీర్ఘ పోరాటాలు జరిగాయని అందుకు సుప్రీంకోర్టు రాష్ట్రాలవారీగా వర్గీకరణకు ఆమోదంగా తీర్పునివ్వగా గత నెల 20న కలెక్టరేట్ లోని రెవిన్యూ భవన్ లోని ఎస్సీ ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజు రంజన్ మిశ్రా ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు ఎస్పీలకు ఎస్సీ సబ్ కులాలు వారు వివిధ రకాల భిన్నాభిప్రాయాలను వినతుల రూపంలో అందజేయడం జరిగిందన్నారు. అయితే కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజాన్ మిశ్రా ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు డాక్టర్ వినోద్ కుమార్,చేతన్,ఎస్పీ జగదీష్, మిగతా జిల్లా ఉన్నతాధికారులు వరసగా కూర్చొని అర్జీలు తీసుకుంటుంటే వారి పక్కనే తన సెల్ ఫోన్ లో ఆన్ లైన్ రమ్మీ (పేకాట) దర్జాగా ఆడుకోవడం సిగ్గుచేటన్నారు. విధుల్లో నిర్లక్ష్యంగా జూదము అడుకుంటూ కాలక్షేపం చేస్తున్న డిఆర్ఓ మలోలపై చర్యలు తీసుకోవాలని ఇప్పటికే పలుదపాలుగా ఉద్యమాలు చేసిన ఉన్నత అధికారులే వెనుకేసుకొరావడం బాధాకరమన్నారు. కంటితో చర్యగా షోకాజ్ నోటీస్ ఇచ్చి షో చేస్తున్నారని దళితుల మనోభావాలు దెబ్బ తీసే విధంగా వ్యవహరించిన డీఆర్వో ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ధర్నా కార్యక్రమానికి కుల,ప్రజా సంఘాలు వామపక్ష రాజకీయ పార్టీలు మహిళలు, విద్యార్థి,యువజన సంఘాలు పాల్గొని మద్దతు ఇవ్వాల్సిందిగా కోరుచున్నాము. కార్యక్రమంలో ఫైట్ ఫర్ రైట్స్ కేపీ రాజు. సమతా సైనిక్ దళ్ సుగామంచి శ్రీనివాసులు.ఆర్టిఐ సుధాకర్. జేఏసీ నాయకులు రమేష్,వెంకటేష్,బాబు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా ప్రవర్తించకండి

### – పాత విధానాలు వీడండి – క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: గత ఖరీఫ్ సీజన్లో ఏర్పడ్డ వర్షాభావ పరిస్థితి కారణంగా పంట దెబ్బతిని నష్ట పోయిన చిన్న, సన్నకారు రైతులకు, వ్యవసాయ కూలీలకు ఆర్థిక ఊరట కల్పించే జాతీయ ఉపాధి హామీ పనులను కొంద రి స్వార్థం, వత్తిడీల కారణంగా చేపట్టక పోవడంతో కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని, వీటికి తోడు గతంలో ఉపాధి పనులు చేపట్టడంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న వారిని ఫీల్డ్ అసిస్టెంట్లుగా కొనసాగించడానికి చేస్తున్న ప్రయత్నాల ద్వారా ప్రజలలో ప్రభుత్వంపై నమ్మకం కోల్పో యే పరిస్థితి నెలకొందని ప్రజలు, కూటమి నాయకులు ఏకాభిప్రాయంతో ఫీల్డ్ అసిస్టెంట్ల భర్తీ చేపట్టి ఉపాధి పనులను ప్రభుత్వ నిర్దేశిత ప్రమాణాల మేరకు చేపట్టేలా , ఎటువంటి ఒత్తిడిలకు గురికాకుండా అధికా రులు చేపట్టాలని శనివారం తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్ ఈఓఆర్డి దివాకర్ కు విన్నవిం చారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లా డుతూ నూతన కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి మండల పరిధిలో నేటి వరకు జాతీయ ఉపాధి హామీ పనులు చేపట్టలేదని, కూటమి నాయకుల మధ్య నెలకొన్న అనైక్యత, కొందరు స్వార్థం కారణంగా గత వైకాపా పాలనలో ఉపాధి పనులు పర్యవేక్షించి, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఫీల్డ్ అసిస్టెంట్లను , కూటమి పక్షాలకు వ్యతిరేకంగా పని చేసిన వారిని నియమించడానికి ప్రయత్నిస్తున్నారని తద్వారా మండలం లో ఫీల్డ్ అసిస్టెంట్ల నియామకంలో సందిగ్ధ పరిస్థితి నెలకొందన్నారు. తద్వారా కూటమి ప్రభుత్వం ఏర్పడి నాటినుండి గ్రామాలలో జాతీయ ఉపాధి హామీ పనులు చేపట్టలేని పరిస్థితి నెలకొనడంతో ప్రజల లో అసహనం నెల కొంది అన్నారు, ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ప్రవర్తించడం భావ్యం కాదన్నారు. గతంలో వైకాపా పార్టీ లో ఉంటూ కూటమి పక్షాలకు వ్యతిరేకంగా పనిచేసిన వారిని, అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న వారిని నియమించక కూటమి పక్షాలు ఏకాభిప్రాయంతో ఎంపిక చేసిన వారిని ఫీల్డ్ అసిస్టెంట్లుగా నియమించాలని, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి కాలుదారుడికి ఉపాధి పనులు లభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గత మాసం లో ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్, మంత్రి సత్య కుమార్ యాదవ్, చిలక



మధుసూదన్ రెడ్డి ల ఏకాభిప్రాయంతో మండలం లో ఫీల్డ్ అసిస్టెంట్ల నియామ కానికి జాబితాను అందివ్వడం జరిగిం దని, నేటికీ ఆ జాబితా లోని వ్యక్తులను ఫీల్డ్ అసిస్టెంట్ లాగా నియమించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. కూటమి విజయానికి శ్రమించిన వారికి, కూటమి నాయకుల ఏకాభిప్రాయ మేరకు ఎంపిక చేసి వారిని ఫీల్డ్ అసిస్టెంట్లుగా నియమించి, గతంలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న వారిని తొలగించి, పారదర్శకంగా ఉపాధి హామీ పనులు చేపట్టి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ల ఆశయ సాధన నెరవేరేలా అధికా రులు కృషి చేయా లన్నారు. మండలంలో నెలకొన్న సందీప్త పరిస్థితి కారణంగా వ్యవసాయ కూలీలు, సన్న చిన్న కారు రైతులు జాతీయ ఉపాధి హామీ పనులు కోల్పోకుండా టెక్నికల్ అసిస్టెంట్ల ద్వారా తాత్కాలికంగా ఉపాధి హామీ పనులు చేపట్టా లన్నారు. అధికారులు చేపడుతున్న వైఖరిని పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకొని వెళ్తామ న్నారు. అధికారుల నిర్లక్ష్యం, నాయకుల రాజకీయాల వలన నిరుపేదల ఉపాధి కోల్పోయే పరిస్థితి నెలకొనడం బాధాకరమన్నారు. ఈ విష యాల్ని కూటమి అధి నాయకులు దృష్టికి తెచ్చి పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. అధికారుల సైతం కూటమి అధినా యకుల సూచనల మేరకు కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణస్వామి, అశోక్, చంద్ర, నందా, పలు గ్రామాల ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

## కాలనీకి వెల్లే దారినీ అడ్డుకున్న అధికారిపై ఎమ్మెల్యేకి ఫిర్యాదు

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : కొత్తచెరువు మండలం బైరాపురం గ్రామంలోని అంబేద్కర్ కాలనీ లోకి వెళ్లే దారిని ఒక పోలీస్ అధికారి ఆక్రమించారని బాధితుడు సోమప్ప ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి కి ఫిర్యాదు చేశారు. శనివారం పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో ఆయన ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. 1997 సంవత్సరంలో ఇళ్ల పట్టాలు మంజూరు చేశారని, ఆ కాలనీకి ఉన్నదారిని, పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని సైతం అదే గ్రామానికి చెందిన ఒక పోలీసు అధికారి ఆక్రమించుకొని చుట్టూ నల్లబండలను పాతి కాలనీకి వెళ్లేందుకు రహదారి లేకుండా చేశారని దాంతో ఆ కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నట్లు ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. ఇదే విషయాన్ని గతంలో కలెక్టర్, ఆర్ డి ఓ, తాసిల్దార్ దృష్టికి అనేకసార్లు తీసుకువెళ్లిన ఎలాంటి ప్రయోజనం లేదని ఆయన వాపోయారు. కావున మా కాలనీ ని సందర్శించి దారి ఏర్పాటు



చేయాలని ఆయన మొరపెట్టుకున్నారు. వర్షాకాలం , రాత్రి సమ యంలో మా కాలనీకి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బం దులకు గురి కావా ల్సి వస్తుందని, గతంలో వేసిన లేఔట్ ప్రకారం దారి వదిలేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో సిసి రోడ్డు నిర్మాణం కూడా అడ్డుకున్నారని తెలిపారు.

## కదిరిలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలి

కదిరి, మేజర్ న్యూస్ : బీడీ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలని, కదిరిలో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని ఏపీ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్ ఓబులు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఎన్జీవో హెూంలో ఏపీ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమన్వయ కమిటీ సమావేశం కో కన్వీనర్ ఇక్బాల్ హుస్సేన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ ఓబులు మాట్లాడుతూ బీడీ కార్మికులకు ప్రభుత్వమే నేరుగా గుర్తింపు కార్డులు ఇచ్చి ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. బీడీ చట్టం 1966, బీడీ కార్మికుల సంక్షేమ చట్టం 1976 లను కేంద్ర ప్రభుత్వ రద్దు చేసిందన్నారు. బీడీ కార్మికుల నివాస ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు కూడా కరువయ్యాయన్నారు. నిత్యం పొగాకుతో పని చేయడం వల్ల బీడీ కార్మి కులు అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1000 బీడీలు చుడితే ఇస్తున్న కూలి 230 రూపాయలు మాత్రమే అని రోజురోజుకు పెరుగుతున్న ధరలతో బీడీ కార్మికుల కుటుంబాలు ఎలా పోషించు కుంటారని ప్రశ్నిం చారు. ఏళ్ల తరబడి బీడీ పనిచేస్తున్న కార్మికుల బతుకులు



దిగజారి పోతుంటే పరిశ్రమల యజమానులు, ప్రభుత్వాలకు మాత్రం లాభాలు వస్తున్నాయన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీడీ పరిశ్రమ పై విధించే జీఎస్టీ డబ్బులు నుంచి బీడీ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలన్నారు. ఈనెల చివర లో జరుగుతున్న రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాల లోనైనా బీడీ కార్మికుల గురించి చర్చించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కో కన్వీనర్ ఇక్బాల్ హుస్సేన్ తో పాటు ఉమా గౌడ్, మున్ని, చంద్రకళ, హసిన్ తాజ్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.ఎస్. వెంకటేష్ జిల్లా ఉపాధ్యక్షులు జి.ఎల్. నరసింహులు, పట్టణ కమిటీ నాయకులు జగన్మోహన్, ముస్తాక్, రామ్మోహన్, రఫిక్, ఉదయ్, బాబ్జాన్, రఫీ పాల్గొన్నారు.



## శివ స్వాముల ఇరుముడికి హాజరైన సర్పంచ్

సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని మేజర్ పంచాయితి సర్పంచ్ గంగాదేవి నరసింహమూర్తి తనయుడు నాగేష్ ఇరూముడి శనివారం జరిగింది. స్థానిక యస్సి కాలనీలోని నరసింహస్వామి దేవాలయం లో గురు స్వాములు పోలేపల్లి హనుమంతు, వెంకటనారాయణరెడ్డి లు సర్పంచ్ తనయుడు నాగేష్ కు శివ నామ స్మరణతో ఇరుముడి కట్టారు. అనంతరం నాగేష్ గురు స్వాములకు, తన తల్లిదండ్రులైన గంగాదేవి నరసింహమూర్తి పాదాలకు నమస్కరించి శ్రీశైలం బయలు దేరారు. శివుడి ఆశీస్సులు నిండుగా ఉండాలని తనయుడిని ఆశీర్వదించారు.

## తక్షణమే పిఆర్సి అమలు చేయాలి..

### – ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గౌని పాతిరెడ్డి




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : 2023 వ సంవత్సరం జూలై నెలలోనే అమలు కావాల్సిన పిఆర్సి నేటికీ అమలు చేయకపోవడం పట్ల ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి గౌని పాతిరెడ్డి తీవ్ర అభ్యంతరం తెలియజేసారు. గత ప్రభుత్వం, ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆర్థికంగా తీవ్ర నష్టం చేకూర్చింది. గతంలో హెచ్.ఆర్.ఏ, సరెండర్ లీవ్, ఎపిజిఎల్ఐ, ప్రావిడెంట్ ఫండ్, అన్ని ఆర్థికపరమైన విషయాలలోనూ ఉద్యోగులకు తీవ్ర నష్టం జరిగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఐ ఆర్ ఇస్తామని, ఉద్యోగులకు మెరుగైన పిఆర్సి ప్రకటిస్తామని చెప్పి నేటికీ దాదాపు సంవత్సరం కావస్తున్న కనీసం ఉద్యోగులకు మధ్యంతర భృతి కూడా ప్రకటించ ప్రకటించకపోవడం పట్ల ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. కావున తక్షణమే 12వ పిఆర్సి అమలు చేయుట కొరకు, జరగబోయే బడ్జెట్ సమావేశాల్లో తగిన నిధులు కేటాయించాలని, అలానే ఉద్యోగులకు బాకీపడ్డ డి ఏ బకాయిలను కూడా వెంటనే చెల్లించాలని, పదవి విరమణ చేయుచున్న ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన ఆర్థిక సౌలభ్యాలు కూడా తక్షణమే అందేటట్లు చర్యలు తీసుకోవాలని, ప్రతివారం సంఘ బాధ్యులతో విద్యాశాఖ అధికారులు నిర్వహిస్తున్న సమావేశాల్లో బదిలీలు, పదోన్నతులపై చర్చించిన విషయాల గురించి ఎలాంటి నిర్ణయాలు రాకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ పత్రికా సంపాదకులు నరేష్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ లక్ష్మీప్రసాద్, మాజీ స్టేట్ కౌన్సిలర్లు గంగరాజు,ధనుంజయ, గుంతకల్ రూరల్ అధ్యక్షులు గణేష్ బాబు, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర, కసాపురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేంద్రప్ప, సీనియర్ నాయకులు వీరన్న, రామాంజనేయులు, లింగమూర్తి, నరసింహులు, కుల్లాయప్ప, సుధా శేఖర్, సుబ్బారావు, సింహాచలం, కదిరప్ప, ప్రసాద్ బాబు, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి..

### – ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి

హిందూపురం మేజర్ న్యూస్:– స్థానిక పట్టణంలో ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభల కరపత్రాలను ఎస్ఎఫ్ఐ నాయకులు శనివారం విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బాబావలి మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన పెనుకొండ పట్టణంలో ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరడం జరిగింది. ఈ మహాసభలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పోరాటాలను రూపకల్పన చేసుకోవడం కోసం ఈ మహాసభలు వేదిక అవుతుందని అన్నారు. దానితోపాటు భవిష్యత్ కర్తవ్యాలను ఈ మహాసభలలో తీసుకొని పోరాటాలు చేస్తారని తెలిపారు. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయనంద్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్న కుమార్ పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు దిలీప్, అభి ,మంజునాథ్, యశ్వంత్ ,అనిల్, రంగా ,కిరణ్ ,నరసింహ, నిరంజన్, అజయ్, ప్రవీణ్, గణేష్, ధనుష్ పాల్గొన్నారు.



# అర్హులైన పేదలందరికీ ఇంటి పట్టాలు మంజూరు చేయాలి

### – సిపిఐ ఆధ్వర్యంలో ర్యాలీ




పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : అర్హులైన పేదలందరికీ ఇట్టి పట్టాలు మంజూరు చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఆంజనేయులు పేర్కొన్నారు. శనివారం సిపిఐ ఆధ్వర్యంలో గణేష్ కూడలి నుంచి ఆర్డిఓ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ అర్హులైన పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2సెంట్లు, ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించి జీవో కూడా విడుదల చేయడం జరిగిందన్నారు. ఇంతవరకు ఇళ్ల స్థలాలకు సంబంధించిన కార్యచరణ జరగలేదని వెంటనే ఇళ్ల స్థలాలు కు దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని ప్రకటించారన్నారు. అర్హులందరూ కూడా గ్రామ వార్డు సచివాలయం దగ్గర తహాశిల్దార్ ఆఫీస్ లో కార్యాలయం దగ్గర అర్జీలు పట్టుకొని తిరుగుతున్న ఎక్కడ దరఖాస్తు ఫారాలు తీసుకోలేదని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుని వెంటనే కార్యచరణ ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. చాలా ప్రాంతాల్లో సొంత ఇండ్లు లేని నిరుపేదలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు నిర్లక్ష్యం కారణంగా పేదలందరికీ ఇళ్ల స్థలాలు అందని ద్రాక్షగా మారిందని ఇటువంటి రాజకీయ ప్రమేయం లేకుండా అర్హులైన ప్రతి పేదవానికి ఇంటి స్థలంతో పాటు పక్క గృహాన్ని కేటాయించాలన్నారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం ఏఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షులు జయలక్ష్మి, సిపిఐ పుట్టపర్తి పట్టణ కార్యదర్శి వినోద్, గంగాద్రి, తిరుపాలు, సాయి, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 రోస్టర్ పాయింట్‌పై ప్రభుత్వం వెంటనే స్పందించాలి...

### – ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** : రాష్ట్ర వ్యాప్తంగా గ్రూప్ 2 అభ్యర్థులు తీవ్రమైన ఆందోళనలో ఉంటే ఏపీపీఎస్సీ మెయిన్స్ పరీక్షలు తర్వాత పోస్టింగ్ సెలక్షన్ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తామని వెబ్ నోట్ రిలీజ్ చేయటం సరైనది కాదని ఆంధ్ర ప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అమర్ యాదవ్ మాట్లాడుతూ.. అభ్యర్థులందరూ పెద్ద ఎత్తున ఆందోళనలో ఉంటే రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ కోర్టులో రోస్టర్ పాయింట్‌లో తప్పులున్నట్లు ఒప్పుకున్నారు. వాటిని సరిచేయకుండా పరీక్షలు నిర్వహించకండి అని అభ్యర్థులందరూ ఆవేదన చెందుతుంటే ప్రభుత్వం మొండిగా అభ్యర్థులు వినతిని పట్టించుకోకుండా ఏకపక్షంగా సమాధానం చెబుతూ ముందుకు వెళ్లడం అంటే అభ్యర్థుల యొక్క ఆవేదనను బాధలను పట్టించుకోకపోవడమేనని తెలిపారు. సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం ఆరిజంటల్ రిజర్వేషన్లను అమలు చేయాలని అభ్యర్థులు కోరుతున్నారని తెలిపారు. రోస్టర్ పాయింట్స్ సక్రమంగా లేకుండా పరీక్షలు నిర్వహిస్తే పరీక్ష రాసిన అభ్యర్థులు కూడా న్యాయస్థానాలు చుట్టూ తిరుగుతూ ఉద్యోగాలు లేకుండా ఉండే ప్రమాదం ఉందని అభ్యర్థులందరూ తీవ్రమైన ఆందోళన ఉన్నారు. ప్రభుత్వం రోస్టర్ పాయింట్స్ సరిచేసిన తర్వాతనే పరీక్షలు పెట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా మొండిగా ముందుకెళ్తుందని ఇలాంటి వైఖరితో ఉంటే నిరుద్యోగులు తరఫున పోరాటం చేయడానికి ఏపీ స్టూడెంట్ జేఏసీ సిద్ధంగా ఉందని హెచ్చరించారు.

# కాలువ శుభ్రం చేస్తున్న పారిశుద్య కార్మికుడిపై దాడి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** 4 వ సర్కిల్ మస్టర్ పాయింట్ తరువాత అంబేద్కర్ నగర్ స్థానిక నివాసుడు ఎం ఆదినారాయణ వేణుగోపాల్ నగర్ నందు విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఉదయం 7 గంటల సమయం నందు కాలువ శుభ్రం చేసే క్రమంలో గీత అనే ఇంటి ఓనరు కాలువ మీద వేస్ట్ మెటీరియల్ (ఇసుక మూటలు)అక్రమంగా కాలవ బండలతో కాలువ ని మూసి వేయడం జరిగినది , పారిశుద్య కార్మికుడు ఎం ఆదినారాయణ ఇంటి ఓనర్ అయినటువంటి గీతకి కాలువ పైన ఉన్నటువంటి బండని తొలగిస్తుండగా గీత సైకోగా పారిశుద్య కార్మికుడు ఆది నారాయణపైన పరకలతోనూ ఇటుకల తోను దాడి చేయడం జరిగినది దెబ్బలు తట్టుకోలేక అది నారాయణ ఒక్కసారిగా కుప్పకూలిపోవడం జరిగినది పక్కనే ఉన్న తోటి కార్మికురాలు అడ్డుకోవడంతో ఆ మహిళా కార్మికరాలు పైన కూడా గీత సైకోగా ప్రవర్తించడం జరిగినది పోలీస్ యంత్రాంగం వచ్చిన తరువాత కూడా పోలీసుల సమక్షంలోనే పారిశుద్య కార్మికులను గొంతు నులుముతూ తోసి వేయడం జరుగుతుందిలి , ఈ ఘటన తెలిసిన వెంటనే సిఐటియు నాయకత్వం అక్కడ చేరుకొని సైకో అయినటువంటి గీతా అను ఆమెను వన్ టౌన్ పోలీస్ వారికి అప్పగించి ఎస్సీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలనిపిర్యాదు చేయడం జరిగినదిలి సిఐటియు నగర కార్యదర్శి వెంకటనారాయణ, రాష్ట్ర అధ్యక్షులు కే నాగభూషణం, జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు, నగర అధ్యక్షులు బండారి ఎర్రి స్వామి, వారు మాట్లాడుతూ, నగరపాలక సంస్థకు సంబంధించిన గౌరవ కమిషనర్ తక్షణమే ప్రెస్ మీట్ ద్వారా పారిశుద్య కార్మికులకు జరుగుతున్న దాడులు పైన ప్రజలందరికీ అవగాహన కల్పిస్తూ పారిశుద్య కార్మికులకు అండగా ప్రజలందరూ ఉండాలని, ప్రజల మధ్య ఇలాంటి సైకోలు మరెందరో ఉన్నారని అలాంటి వాళ్ల నుంచి అనంతపురంనీ సుందరీకరణ చేస్తూ వారి ప్రాణాలను ఫలంగా పెడుతున్న పారిశుద్య కార్మికులను కాపాడాలని తెలియజేయడం జరిగినది, అలాగే ముఖ్యంగా వన్ టౌన్ సీఐ సారు గారు ,వారి బృందం సైకో గీత మీద కేసు నమోదు చేస్తానని హామీవ్వడం జరిగినది, ,మున్సిపల్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధంగా ధన్యవాదాలు తెలియజేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో , జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, రెగ్యులర్ ఉద్యోగ కార్మిక సంఘం నగర అధ్యక్ష కార్యదర్శులు ఎల్ ముతురాజు , ఎం నల్లప్ప, నగర కోశాధికారి లక్ష్మీనరసమ్మ, మహిళా కన్వీనర్ మంత్రి వరలక్ష్మి, కమిటీ సభ్యులు కార్మికులందరూ పాల్గొనడం జరిగినది.





## ప్రజా శ్రేయస్సు కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు పనిచేయాలి

### - ఎమ్మెల్యే, పల్లె సింధూర రెడ్డి

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి కలిసి ప్రజా శ్రేయస్సు కోసం పనిచేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తుమ్మల పర్వీన్ భాను అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరై శాఖల వారీగా అధికారులతో సమీక్ష చేపట్టారు. ప్రధానంగా వేసవిని దృష్టిలో ఉంచుకొని మండల వ్యాప్తంగా తాగునీటి సమస్య రాకుండా సంబంధిత అధికారులు దృష్టి సారించాలన్నారు. అదే విధంగా విద్యుత్ సమస్య ఉందని పలువురు ప్రజా ప్రతి నిధులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా.. ఎమ్మెల్యే వెంటనే స్పందించి అధికారులతో చర్చించి సమస్య రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు. వీధిలైట్లు, ఏర్పాటు చేయాలని పలువురు ప్రజా ప్రతినిధులు కోరారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన అందరికీ చేరువయ్యేలా క్షేత్రస్థా యిలో అధికారులు చర్యలు చేపట్టాల న్నారు. బాల్య వివాహాలు గురించి, ఆమె మాట్లాడుతూ 1098 నెంబర్ నీ అధికారులు గ్రామ స్థాయిలో తెలియజేయలన్నారు. అధికారులు సమన్వయంతో పనిచేసే ప్రజలకు అందుబాటులో ఉండాల న్నారు. అలాగే ఐసిడిఎస్, పట్టు శాఖ, ఐకెపి, రెవెన్యూ, శాఖల వారీగా సమీక్ష నిర్వహించి సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనంత చారి, ఎంపీడీవో, రాబర్ట్ విల్సన్, ఏవో, ఇలియాస్ మహమ్మద్, ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయకుమారి, ఏ పి ఎం రవీంద్ర, ఆర్డబ్ల్యూఎస్ అధికారిని, దీపిక రెడ్డి, తో పాటు సర్పం చులు, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, సీఐ నరేందర్ రెడ్డి, ఎస్సై మల్లికార్జున్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## టెక్నికల్ అసిస్టెంట్ల ఆధ్వర్యంలో ఉపాధి పనులు : ఎంపీడీవో

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : వ్యవసాయ కూలీలు చిన్న , సన్నకారు రైతులకు ఆర్థిక వెసులుబాటు అందించే జాతీయ ఉపాధి హామీ పథకం పనులు సోమవారం నుంచి తాత్కాలికంగా టెక్నికల్ అసిస్టెంట్లు ఆధ్వర్యంలో చేపట్టడానికి చర్యలు తీసుకున్నట్లు ఎంపీడీవో దివాకర్ తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన నాటి నుండి మండలం లో ఉపాధి పనులు చేపట్టడం లేదని వివిధ పార్టీ నాయకులు వినతి మేరకు, వ్యవసాయ కూలీలకు పనులు కల్పించడానికి ఈ చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ నిర్దేశిత సూచనలు ఆదేశాల మేరకు జాబ్ కార్డు ఉన్న వారందరికీ పని దినాలు కల్పించడం జరుగుతుందన్నారు.

## నిరుద్యోగులను నిలువునా మోసం చేసిన కూటమి ప్రభుత్వం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎన్నికల ముందు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏడు నెలలకు కావాల్సిన ఇంతవరకు ఒక పైసా ఇవ్వకుండా తెలుగులో మోసం చేసిందని,ఇంతవరకు ఒక్క ప్రభుత్వ ఉద్యోగం ప్రకటించలేదనీ వైఎస్సార్సీపీ ఐటీవిభాగం జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి విమర్శించారు. శనివారం నగరంలోని వైఎస్సార్సీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఐటీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వైఎస్సార్సీపీ ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు వై.రాజశేఖర్ రెడ్డి అనంతపురం పట్టణ అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగాలు ఇవ్వమంటే కూటమి ప్రభుత్వం ఇవ్వకుండా నిరుద్యోగుల పొట్టకొడుతోంది అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇంటికో ఉద్యోగం లేకుంటే నిరుద్యోగ భృతి ఇస్తాం అని మాట తప్పారు అన్నారు.ప్రభుత్వం ఏర్పాటు చేస్తూనే ఆర్భాటంగా ప్రకటించిన డీఎస్సి నోటిఫికేషన్ కూడా ఇంతవరకు ఇవ్వలేదు అన్నారు.రాష్ట్రం ఆర్థిక విధ్వంసం అంటూ నారా లోకేష్ తప్పుడు ప్రచారం చేస్తున్నారు వాస్తవంగా 58 ఏళ్ల లో ఆంధ్ర ప్రదేశ్ చేసిన అప్పులకు 2013-14 లో కట్టిన వడ్డీ రూ. 7 ,488 కోట్లు,బాబు దిగిపోయిన 2018 -19 లో కట్టిన వడ్డీ-రూ.14,155 కోట్లు అంటే రెట్టింపు వరుసగా 2 ఏళ్ళు కరోనా వలన రూ. 72 వేల కోట్ల నష్టం వచ్చినా కూడా జగన్ దిగిపోయిన 2023-24 లో కట్టిన వడ్డీ రూ.24,944 కోట్లు అంటే రెట్టింపు కంటే తక్కువ సగటున నెలకు చేసిన అప్పు జగన్ - రూ. 5 వేల కోట్లు ,ఇప్పుడు బాబు నెలకు రూ. 16 వేల కోట్లు అప్పు ఇప్పటికే లక్షన్నర కోట్లు అప్పు చేసారన్నారు.అలాంటప్పుడు మరి ఎవరు విధ్వంసం చేసినట్లు అని వారు ప్రశ్నించారు. నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే తిరగబడే రోజులు దగ్గరకు వస్తాయని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు గోగుల రాధాకృష్ణ అమర్నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## రాష్ట్ర ఎమ్మార్పీఎస్ కార్యవర్గ సమావేశం

### - పాల్గొన్న యశోద రాయుడు

బుక్కపట్నం మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఎమ్మార్పీఎస్ ఎమ్మెస్ పి ఎం ఈ ఎఫ్ , అనుబంధ సంఘాల ఆంధ్ర రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ,మాదిగ ముద్దుబిడ్డ మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు , ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు విచ్చేస్తున్న శుభ సందర్భంగా ఆ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు యశోద రాయుడు ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ని ఎంఎస్ రాజు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎస్సీ రిజర్వేషన్లను వర్గీకరించాలని కోరే ఉద్యమం లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆంధ్రప్రదేశ్ లో దళితుల హక్కుల,సాధికారిత కోసము ఏర్పడిన సంఘమని ఎస్సీ రిజర్వేషన్లను కూడా బీసీ రిజర్వేషన్ల తరహాలో ఎ,బి,సి,డిలుగా వర్గీకరించి సామాజిక,ఆర్థిక స్థితిగతులను అనుసరించి ఉన్న రిజర్వేషన్లను వాటికి పంచి కేటాయింపులు చేయాలన్నది ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ డిమాండ్ అని ఈ డిమాండ్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ప్రధాన అంశమని ఈ సంఘాన్ని మంద కృష్ణ మాదిగ 1994,జూలై 7న ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో స్థాపించారని,మొదట్లో మందకృష్ణ మాదిగ నాయకత్వంలో కేవలం 20మంది యువకులు ప్రారంభించిన ఈ ఉద్యమం...అనతి కాలంలోనే అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంతటా వ్యాపించిందనీ మాదిగల సహజ సామాజిక న్యాయానికి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సహా అన్ని రాజకీయపార్టీలు మద్దతుగా నిలచాయని జస్టిస్ రామచంద్రరాజు కమిషన్ ఆధారంగా ఎస్సీలలో మాదిగ,మాదిగ ఉపకులాల ప్రజలు వెనుకబడి ఉన్నారని,వారికి విద్యా,ఉద్యోగ అవకాశాలు దక్కడం లేదని ప్రభుత్వం గుర్తించిందనీ,మాదిగల పోరాటాలు,ఆమరణ నిరహార



దీక్షల ఫలితంగా 2000 సంవత్సరంలో రాష్ట్రపతి ఆర్డినెన్స్ ద్వారా ఎస్సీ రిజర్వేషన్లను ఏబీసీడీలుగా వర్గీకరిస్తూ చట్టం జరిగిందని,ఇది నాలుగేళ్లపాటు అమల్లో ఉందని,అయితే వర్గీకరణ అనేది దళితుల్లో ఐక్యత దెబ్బతీస్తోందని మాలల సామాజిక వర్గానికి చెందిన కొందరు సుప్రీంకోర్టుకెళ్లారనీ, దీంతో కేవలం రాష్ట్రపతి ఆర్డినెన్స్ ద్వారా షెడ్యూల్డు కులాల వర్గీకరణ కుదరదని,దీనికి పార్లమెంటు ఆమోదం తప్పనిసరని స్పష్టం చేస్తూ అప్పటి దాకా నాలుగేళ్లపాటు అమల్లో ఉన్న ఏబీసీడీల వర్గీకరణను సుప్రీంకోర్టు కొట్టివేసిందనీ దీంతో మాదిగలు,మాదిగ ఉపకులాల ప్రజలు మళ్లీ మలిదశ పోరాటం మొదలెట్టాలని ఏబిసిడి వర్గీకరణ సాధించేంతవరకు మన అందరూ ఏకతాటిపై కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా అశేష జనవాహినితో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేసినందుకు పేరుపేరునా దళిత సోదర సోదరీమణులకు నాయకులకు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ లో ఉన్న ఎం ఇ ఎఫ్ నాయకులు మధు. రాయుడు. గంగులప్ప ఏ ఎన్ ఓబులేస నాగేంద్ర రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు టీడీపీ ఎస్సీ సెల్ పుట్టపర్తీ నియోజకవర్గం అధ్యక్షురాలు యశోద రాయుడు. ఓబులేసు భయ్యా. జి కుమార్ జింక సాయి . నారాయణస్వామి. జి ఓబులేసు కోనప్ప వెంకట్రాముడు సీనియర్ నాయకులు పెద్దన్న గారు బుక్కపట్నం సూరి,కొత్తచెరువు పెద్దన్న పెదబల్లి వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు

## కొత్తచెరువు 30 పడకల ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే





కొత్తచెరువు మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా కొత్తచెరువు మండల కేంద్రంలో నూతంగా నిర్మిస్తున్న 30 పడకల ఆసుపత్రి భవనాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు పరిశీలించారు. నడుస్తున్న ఆస్పత్రి భవనాన్ని శనివారం మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పర్యటించి నిర్మాణ నాణ్యతలు పరిశీలించారు. ఆస్పత్రి నిర్మాణం ఎందుకు ఆలస్యంగా నడుస్తుందని కాంట్రాక్టర్ రాజశేఖర్తో ఎమ్మెల్యే ఫోన్ ద్వారా ఆరా తీశారు . మిగిలిన పనులు త్వర తగితన పూర్తి చేసి బిల్డింగును స్వాధీనం చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. అదేవిధంగా అక్కడ ఆసుపత్రిలో గదులను పరిశీలించారు. ఆస్పత్రిలో పైకప్పు అక్కడక్కడ శిథిలావస్థకు చేరుకుందని దీని వల్ల బిల్డింగ్ వర్షానికి కారుతోందని డాక్టర్ ఆశ్వర్త నారాయణ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. తప్పకుండా ప్రభుత్వం ద్వారా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆసుపత్రి లో నెలకొన్న సమస్యలను వైద్యులతో అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ప్రజలకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని ఎమ్మెల్యే వైద్యులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని వైద్యాధికారుల కు ఆదేశించారు. ఆసుపత్రి చుట్టూ ప్రక్కల ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల టిడిపి నాయకులు ,వలిపి శ్రీనివాసులు , శ్రీనివాసులు, సామకోటి ఆదినారాయణ ,జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్ ,మండల జనసేన అధ్యక్షుడు పూల శివప్రసాద్ టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ లు శివ, రమేష్ రెడ్డి, మహిళ నాయకురాలు రాధమ్మ ,భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

### -ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసి పర్మినెంట్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి శనివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడుస్తున్నా కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు.కేంద్ర ప్రభుత్వం 26 వేలు కనీస వేతనం ఇవ్వాలంటే రాష్ట్ర ప్రభుత్వాలు మాత్రం అమలుచేయడం లేదన్నారు.రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఆప్కాస్ రద్దు చేస్తామని ప్రయివేటు ఏజెన్సీలకు అప్పచెప్పుతామంటున్నారుఆ పద్ధతి మానుకొని ప్రభుత్వ శాఖలే వేతనాలు ఇవ్వాలన్నారు,స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు.అసంఘటిత



కార్మికులైన హమాలీ, ఆటో,వీధివ్యాపారస్థులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటుచేయాలన్నారు, ఇతర కార్మికుల సంస్యలపై ఈ నెల 22,23,24 జరగాల్సిన ఏఐటీయూసీ జిల్లా శిక్షణా తరగతులు మార్చి 22,23,24 తేదీలకు మార్పు చేస్తూ సమావేశంలో నిర్ణయించడం జరిగిందన్నారు. మున్సిపల్, మెడికల్ కార్మికుల సమస్యల పై దశలవారీ ఆందోళనలు చేపడతామని ఆయన హెచ్చరించారు.

# ఎస్సీ వర్గీకరణ అమలులో చంద్రబాబుపై సంపూర్ణ విశ్వాసం

- వర్గీకరణ పూర్తయ్యేంత వరకు ఎలాంటి ఉద్యోగ, పదోన్నతులు నోటిఫికేషన్లు ఇవ్వకూడదు
- మార్చిన 1న ప్రతి మాదిగ పల్లెల్లోనూ అమరవీరుల దినోత్సవం నిర్వహించాలి
-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ
- ఎమ్మార్పీఎస్ ఉద్యమమే కార్యకర్త స్థాయి నుంచి ఎమ్మెల్యే స్థాయి తెచ్చిపెట్టింది
- మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు





అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ వర్గీకరణను త్వరలోనే అమలు చేస్తారన్న సంపూర్ణ విశ్వాసం ముఖ్యమంత్రి చంద్రబాబు పై యావత్తు మాదిగ జాతి ప్రజలకు ఉందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. శనివారం అనంతపురము నగరంలోని గుత్తిరోడ్డులో ఉన్న బల్లా కన్వెన్షన్ హాలులో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగతో పాటు, మడకశిర ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యుడు ఎంఎస్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలే ఏకైక లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమం 30 ఏళ్లుగా కొనసాగిందని, ఈ ఉద్యమ ప్రయాణంలో ఎన్నో ఒడిదుడుకులైన ఎదుర్కొన్నామని, కార్యకర్తల పై లాఠీచార్జీలు, నిర్బంధాలు, కొందరు కార్యకర్తలు ఆత్మబలిదానాలు కూడా చేసుకున్నారు. సుదీర్ఘ పోరాటం ద్వారా కేంద్రంలో ప్రధాని మోదీ మాదిగలకు తాను అండగా ఉంటానని, ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని భరోసా ఇచ్చారన్నారు. ఆ తరువాత సుప్రీం కోర్టు ఏడుగురు సభ్యుల ధర్మాసనం కూడా ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలుపుడంతో ఇక ఎస్సీ వర్గీకరణ అమలుకు అడ్డులేకుండా పోయిందన్నారు.ఇప్పటికే అటు తెలంగాణ, ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్‌లు వేసి నివేదికలను తెప్పించుకున్నాయన్నారు. ఇందులో తెలంగాణ ప్రభుత్వానికి కమిషన్ అందించిన నివేదికలో లోపాలను గుర్తించి సీఎం రేవంత్‌రెడ్డిని కలసి వివరించామని, ఆయన కమిషన్ విచారణను పునరుద్ధరించి లోపాలు సరిదిద్ది నివేదికలను మార్చి 10లోపు నివేదిక ఇవ్వాలని సూచించిం దన్నారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడు మాదిగలకు అండగా ఉంటారని, గతంలో అది నిరూపితమైందన్నారు. ఆయన హయంలోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2000 నుంచి 2004 ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంతోనే 22వేల మంది మాదిగలు ఉద్యోగాలు పొందారని తెలిపారు. మాదిగలు అదే స్థాయిలో చంద్రబాబు కష్టకాలంలో అండగా నిలిచారని మందకృష్ణ పేర్కొన్నారు. మరలా ఇప్పుడు చంద్రబాబే ముఖ్యమంత్రిగా ఉండటంతో కచ్చితంగా ఎస్సీ వర్గీకరణ అమలౌతుందని, ఇప్పటికే ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య కమిషన్ నివేదిక త్వరలోనే ఇవ్వనుందని, మాదిగల చిరకాల ఆకాంక్షలో నెరవుతుందని, వర్గీకరణ ఫలాలు మాదిగలకు అందుతాయని ఆయన పేర్కొన్నారు. అయితే రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలయ్యేంత వరకు ఎలాంటి ఉద్యోగ నోటిఫికేషన్లు, ఉద్యోగులు పదన్నోతులు చేపట్టకూడదని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఎస్సీ వర్గీకరణ కోసం అమరులైన త్యాగాలుకు గుర్తుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మాదిగ పల్లెల్లోనూ మాదిగ అమరవీరుల వారోత్సవాలను ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు నిర్వహించాలని ఆయన సూచిం చారు. మడకశిర ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు ఎంఎస్ రాజు మాట్లాడుతూ తాను ఈ రోజు ఎమ్మెల్యే స్థాయికి చేరుకున్నానంటే, ఆది కేవలం ఎమ్మార్పీఎస్ ఉద్యమమేనన్నారు. మందకృష్ణ మాదిగ 30 ఏళ్లుగా వర్గీకరణ కోసం నిజాయితీగా, మాదిగల ఆత్మగౌరవం కోసం పోరాటం చేస్తున్నారని తెలిపారు. నాలాంటి యువ నాయకులకు మందకృష్ణ స్ఫూర్తి అన్నారు. ఎస్సీ వర్గీకరణ కూడా రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేసేం దుకు అన్ని ప్రక్రియలు పరిశీలిస్తున్నారని, త్వరలోనే మాదిగల కల నెరవేరబోతుందని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మున్నంగి నాగరాజు , రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ , ఎంఎస్పి రాష్ట్ర అధ్యక్షులు విశ్వనాథ్, ఎంఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి బిక్షాలు , ఎంఎస్పి జాతీయ నాయకులు నరేంద్రబాబు, ఎంఈ.ఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు వై గంగాధర్ ,జిల్లా అధ్యక్షుడు హరి గోపాల్ ,ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు బండారి కదిరప్ప ,జిల్లా అధ్యక్షులు మన్నెపకుల రమేష్, సత్యసాయి జిల్లా అధ్యక్షులు పలక ఆంజనేయులు, నాగేంద్రనాథ్ సాకేత్ మధుసూదన్ పాల్గొన్నారు.

## తూతూ మంత్రంగా అంగన్వాడీ శిక్షణ కార్యక్రమం

### - హాజరుకాని అంగన్వాడీలు

బత్తలపల్లి మేజర్ న్యూస్: అంగన్వాడి కార్యకర్తలు ప్రీస్కూల్ పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించింది. అయితే అంగన్వాడి కార్యకర్తలు శిక్షణ కార్యక్రమంలో కూర్చోకుండా పక్క గదిలోకి వెళ్లి రౌండ్ టేబుల్ సమావేశాలు చీరలు గురించి ఇంట్లో విషయాల గురించి చర్చించుకుంటున్నారు. ఇందులో అంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారు శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయులు ,ఎంఈఓ లు హాజరైన వారు మాత్రం శిక్షనిస్తున్నారు పక్క గదుల్లోకి వెళ్లిన వారి గురించి పట్టించుకోలేదు ప్రభుత్వం వేల రూపాయల ఖర్చు చేసి శిక్షణా తరగతులు నిర్వహిస్తుంటే అంగన్వాడిలు మాత్రం ఈ శిక్షణ కార్యక్రమానికి మొక్కుబడిగా హాజరయ్యి కార్యక్రమం జరుగుతున్న గదిలో కాకుండా పక్క గదిలోకి వెళ్లి కిలకిలలు ,గుసగుసలు మునిగిపోతున్నారు సంబంధించిన అధికారులు మాత్రం వీరు శిక్షణ గదిలో కూర్చోకుండా పక్కకు వెళ్తున్న పట్టించుకోకుండా ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు సంబంధించిన జిల్లా అధికారులు స్పందించి అంగన్వాడీల పై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ కు సన్మానం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంత పురం లో జరిగిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి హాజరైన వ్యవస్థా పక అధ్యక్షులు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ను జిల్లా బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం నాయకుడు శిరిశాల రాంబాబు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి చాలా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా రాం బాబు మాట్లాడుతూ మందకృష్ణ లాంటి మహాను భావులుఈ ప్రపంచంలో ఉండబట్టే ఈ మాత్రమైనా బడుగు బలహీన వర్గాలు దళిత కులస్తులకు సమాజంలో గౌరవం రిజర్వేషన్లు లభిస్తున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## 25న పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా

రాయదుర్గం, మేజర్ న్యూస్: ఈనెల 25వ తేదీన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం. శ్రీనివాసులు తెలిపారు. ప్రముఖ కంపెనీలు ఏడీఎంఎస్ మార్కెటింగ్ ప్రైవేటు లిమిటెడ్, పేటీఎం, సీఐఈఎల్ ఈనాడు కంపెనీ వారు నిరుద్యోగులకు అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. పదవ తరగతి, ఇంటర్ మీడియట్, డిగ్రీ ఏ బ్రాంచ్ లోనైనా పూర్తి చేసిన వారు సంబందిత సర్టిఫికెట్లతో 25వ తేదీన మంగళవారం ఉదయం 9 గంటలకు పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో జరుగు జాబ్ మేళాకు హాజరు కావాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరూ రెజ్యూమ్ మరియు సర్టిఫికెట్ల నకలు కాఫీలతో హాజరు కావాలని తెలిపారు. పూర్తి వివరాల కోసం 9182320381 నెంబర్ ను సంప్రదించాలని ఆయన సూచించారు.

## వీసీల నియామకాలలో సామాజిక న్యాయం పాటించాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్రంలోని యూనివర్సిటీ వీసీ నియామకాలలో సంపూర్ణ సామాజిక న్యాయం పాటించాలని జాతీయ ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి వి. ఎం రవిశంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని ఎన్జీవో హెూం లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ నియామకలలో ఎస్సీ ఎస్టీల ప్రాతినిధ్యం కల్పిస్తూ సంపూర్ణ సామాజిక న్యాయం ఉండేలా తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీలు దాదాపు 23.1 శాతం జనాభా ఉందని తెలుస్తోందని, ప్రస్తుత జనాభా 25% అని అంచనాలు చెబుతున్న మేరకు మొత్తం 26 యూనివర్సిటీల గాను ఆరు యూనివర్సిటీలకు ఆరుగురు వైస్ ఛాన్సలర్లు నియమించాల్సి ఉండగా మొదటి విడతలో ఈనెల 18వ తేదీ ఎస్సీ వర్గానికి చెందిన ఇద్దరినీ మరియు ఎస్టీ వర్గానికి చెందిన ఒకరిని వైస్ ఛాన్సలర్లుగా నియామకాలు చేపట్టడం అభినందనీయం.దీనికి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.రెండవ విడతలోనైనా ఎస్సీ వర్గాల నుంచి ముగ్గురుని మూడు యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్లుగా నియమించాలని కోరారు . మొత్తం ఆరుగురికి తక్కువ కాకుండా వైస్ ఛాన్సలర్లుగా ఎస్సీ, ఎస్టీల ప్రాతినిధ్యం ఉండేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని నమ్ముతున్నామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఆర్ట్స్ కాలేజ్ డిగ్రీ లెక్చరర్ , కేంద్ర కమిటీ కార్యవర్గ సభ్యులు సోమశేఖర్ పాల్గొన్నారు.

## ఎంఎస్పి సీనియర్ నాయకులు నిస్సర్ అహ్మద్ కుటుంబానికి మందకృష్ణ పరామర్శ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఇటీవల మృతి చెందిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నిస్సార్ అహ్మద్ కుటుంబ సభ్యులను ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ శనివారం నగరంలో వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా నిస్సార్ అహ్మద్ భార్య, కుమారుడు, కుమార్తెను పరామర్శించి ధైర్యం చెప్పారు. అన్ని విధాల తమ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని అహ్మద్ కుటుంబానికి మందకృష్ణ అందజేశారు. మాదిగ ఉద్యోగులు కూడా త్వరలో అధికంగా ఆదుకుంటారని ఆ కుటుంబానికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జాతీయ నాయకులు బండారు శంకర్, పీహెచ్పీఎస్ రాష్ట్ర నాయకులు పెద్దన్న, సూరి ,సీఎం నరసింహులు ,దొడ్డప్ప, మహిళా నాయకులు నాగమ్మ, శాంతి ,పద్మావతి, ఆది, మల రాయుడు, శివ, పెద్దిరాజు లింగమయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్తకు ఆర్థిక సహాయం

పామిడి. మేజర్ న్యూస్ కాలనీకి చెందిన వైసీపీ కార్యకర్త రామాంజనేయులు తల్లి అనారోగ్యంతో శనివారం ఉదయం మృతి చెందారు. వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ నాగూరు ఈశ్వరరెడ్డి వారి ఇంటికి వెళ్ళి ప్రగాడ నివాళులు అర్పించారు.సానుభూతిని తెలిపారు. మానవతా దృక్పథంతో అంతక్రియల కార్యక్రమమునకు గాను కార్యకర్తకు 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అండగా ఉంటామాని,ఏ సమస్య లోనైనా పాలు పంచుకుంటామని పట్టణ కన్వీనర్ నాగూరు ఈశ్వరరెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సూరి బోర్గల శివ బొట్టు రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.